RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

11 జూలై 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:37

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

## క్యాబినేట్ కీలక నిర్ణయం

**రాష్ట్రంలో కొత్తగా రెండు ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం**




1. మన రాష్ట్రంలో సగం జనాభాకు మించి ఉన్న బీసీలకు ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశం మరో శుభవార్తను ప్రకటించింది.
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ రోజు కేబినెట్ ఆమోదం తెలిపింది.
మార్చి నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ప్రభుత్వం ఆమోదించింది. విద్యా ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ ప్రాతినిధ్యం కల్పించే రెండు బిల్లులను అదే రోజు అసెంబ్లీలో ఆమోదించింది.
ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై గౌరవ హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్స్ ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

వార్తా 2 లో

## రాహుల్ గాంధీ ఆలోచన మేరకు బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు

## మంత్రి పొన్నం ప్రభాకర్



కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఇప్పటికే చట్టం చేసింది
ఫిబ్రవరి 4,2024 నుండి కుల గణన సర్వే చేస్తామని నిర్ణయం నుండి నివేదిక వరకు
2025 ఫిబ్రవరి 4 కుల గణన ఆమోదం చేసుకొని రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసుకున్నాం
చట్టం 3,4 లో రాహుల్ గాంధీ ఆలోచన మేరకు బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చట్టం చేయడం జరిగింది దానిని గవర్నర్ ద్వారా రాష్ట్రపతి కి పంపించడం జరిగింది
కోర్టు ఇచ్చిన తీర్పు లో బాగంగా నెల రోజుల్లో రిజర్వేషన్లు పూర్తి చేసి ఎన్నికల జరుపాలని ఇచ్చిన తీర్పు మేరకు
ప్రజా పాలన ప్రభుత్వంలో 19 వ కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది..
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది..
పాలు పార్టీలు రాజకీయాలకు పరిమితం అవుతూ పార్టీలు మాటలకే పరిమితం కాకుండా బీసీ ల 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలి
రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం చేయాలని జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ అని కుల గణన సర్వే చేసుకున్నాం
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా ఎంపెరికల్ డేటా సేకరించింది
కోర్టులు అనేక సందర్భాల్లో స్థానిక పరిస్థితుల్లో రిజర్వేషన్లు పెంచుకోవచ్చు అని చెప్పింది..
కేబినెట్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది..కేబినెట్ కు ధన్యవాదాలు
రాష్ట్రం ఏర్పడింది ఉద్యోగాలు, నీళ్ళు ,నిధులు కోసం జరిగింది
తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో లో 60 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది
17 వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇచ్చి జాబ్ క్యాలెండర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది
మార్చి లోపు లక్ష ఉద్యోగాలు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ఆఫీసర్స్ కమిటీ వేసి స్టీమ్ %శ్రీఖఅఱ% చేయాలని నిర్ణయం తీసుకుంది
స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది

## కర్ణాటక చిన్నారికి మంత్రి దామోదర చేయూత

## నిమ్స్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించిన మంత్రి

### సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పాప కుటుంబం



తీవ్ర గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారికి మంత్రి దామోదర చేయూతనందించారు. నిమ్స్‌లో ఆ పాపకు ఉచితంగా ఆపరేషన్ చేయించి ఔదార్యాన్ని చాటుకున్నారు.
కర్ణాటకకు చెందిన చంద్రకాంత్ దంపతులు హైదరాబాద్‌లోని మలక్‌పేట్ ప్రాంతంలో నివసిస్తూ, అక్కడే ఓ హెూటల్‌లో పని చేసుకుంటున్నారు.
చంద్రకాంత్ దంపతుల 8 ఏండ్ల పాప ఐశ్వర్య తరచూ అనారోగ్యం బారిన పడుతుండడంతో, ఆమెను స్థానికంగా ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చూపించారు.
పాపకు గుండె జబ్బు (Atrial Septal Defect) ఉన్నదని, ఆపరేషన్ చేయకపోతే పాప ప్రాణాలకు ప్రమాదం అని అక్కడి డాక్టర్లు తెలిపారు.
ఆపరేషన్ కోసం కనీసం 5 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో చంద్రకాంత్ దంపతులు కుంగిపోయారు.
కర్ణాటకకు చెందిన కుటుంబం కావడంతో వారికి ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు లేవు. ఆధార్ కార్డు కూడా కర్ణాటకకు చెందినవే ఉన్నాయి.
ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి, పాప కండీషన్ గురించి తెలియజేసింది.
దీంతో చలించిన మంత్రి, పాపను నిమ్స్‌లో అడ్మిట్ చేయించారు. వెంటనే ఆమెకు అవసరమైన ఆపరేషన్ చేయాలని, పూర్తి చికిత్స ఉచితంగా అందించాలని ఆదేశించారు.
మంత్రి గారి ఆదేశాలతో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పాప ఆపరేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేశారు.
ఈ నెల 4వ తేదీన గుండె వైద్య నిపుణులు గోపాల్, ప్రవీణ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం పాపకు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. పాప పూర్తిగా కోలుకోవడంతో పాపను డిశ్చార్జ్ చేశారు.
చంద్రకాంత్ దంపతులు పాపతో వచ్చి గురువారం సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పాప ప్రాణాలు కాపాడిన దేవుడంటూ భావోద్వేగానికి లోనయ్యారు.
ఈ సందర్భంగా వారికి భరోసానిచ్చిన మంత్రి, పాపను అప్యాయంగా పలకరించారు. ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

## మణిపుర్‌ను ప్రజలు రెండేళ్లకు పైగా మోడీ కోసం ఎదురుచూస్తున్నారు.

## సందర్శించేందుకు సమయం కేటాయించవచ్చు. :జైరాం రమేశ్

ఢిల్లీ , జులై 10మణిపుర్ వెళ్లేందురు సమయం కేటాయించవచ్చు : జైరాం రమేశ్‌ఐదు దేశాల పర్యటను ముగించుకుని తిరిగి భారత్?కు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. ఇప్పుడు ఆయన తిరిగి వచ్చిన తర్వాత మణిపుర్?ను సందర్శించడానికి, పహల్గాం ఉగ్రవాదుల శిక్షించబలేదని సమీక్షించడానికి, అలాగే స్వరాష్ట్రంలో మౌలిక సదుపాయల పతనాలపై ఆలోచించేందుకు సమయం కేటాయించవచ్చని కాంగ్రెస్ వ్యాఖ్యనించింది. రానున్న వర్షకాల సమావేశాలకు ఎజెండాను నిర్ణయించడానికి అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిజైరాం రమేశ్ తెలిపారు.భారత్ తన సూపర్ ప్రీమియం ఫ్రీక్వెంట్ ఫ్లైయర్ ప్రధాని మోదీని స్వాగతిస్తోంది. ఆయన మళ్లీ విదేశీ పర్యటనకు వెళ్లే ముందు ఈసారి దేశంలో సుమారు మూడు వారాలు ఉండవచ్చు. ఇప్పుడు ఆయన ఇక్కడ ఉన్నారు కాబట్టి, మణిపుర్‌ను సందర్శించేందుకు సమయం కేటాయించవచ్చు. అక్కడ ప్రజలు రెండేళ్లకు పైగా ఆయన కోసం ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రవాదులపై ఇప్పటికీ న్యాయం జరగకపోయిన కారణాలను సమీక్షించవచ్చు. వరదలతో నాశనం అయిన హిమాచల్ ప్రదేశ్‌కు ఆర్థిక సహాయం మంజూరు చేయవచ్చు. జీఎస్?టీ సంస్కరణపై కూడా దృష్టి పెట్టొచ్చు' అని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

### బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై హర్షం వ్యక్తం చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.
గురువారంనాడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు.
2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన “సామాజిక విప్లవానికి నాంది”గా అభివర్ణించారు.ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన “జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి” అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు
ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.
“తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని” పిలుపునిచ్చారు

ప్రజాబలం

11 జులై 2025 శుక్రవారం

## నిషేధం విషయంలో వెనక్కి తగ్గినట్టేనా?

ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరితమైన రాజధానిగా అపఖ్యాతి మూటగట్టుకుంటున్న ఢిల్లీ నగరంలో ప్రజలకు స్వచ్ఛమైన గాలి, తాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించవలసింది పోయి కార్పొరేట్ కుట్రలకు తలవంచి ప్రజలపై మరిన్ని భారాలు మోపేందుకు వెనుకాడటంలేదని ఇటీవల పాతవాహనాలకు పెట్రోల్, డీజిల్ ఇవ్వకుండా నిషేధం విధించడం ద్వారా ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వం నిరూపించింది. గత జులై 1 నుంచి 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలకు, 15 సంవత్సరాల కంటే పాతవైన పెట్రోల్ వాహనాలకు ఇంధనం నింపకుండా నిషేధం అమలు జరిపారు. అయితే ఈ నిషేధంపై ఢిల్లీ ప్రజలనుండి తీవ్రమైన వ్యతిరేకత, ఆగ్రవేశాలు వ్యక్తం కావడంతో మూడు రోజులకే ఢిల్లీ ప్రభుత్వం వెనకడుగు వేసింది. నిషేధాన్ని తాత్కాలికంగా ఉపసంహరించుకుంది. ఈ నిషేధాన్ని అమలు చేయడం ద్వారా ఆటో మొబైల్ రంగంలో అమ్మకాలు పెరుగుతాయని, ప్రభుత్వానికి కూడా పన్నుల రూపంలో భారీగా ఆదాయం చేకూరుతుందని అంచనా వేశారు. అంటే ప్రధానంగా కార్ల కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతోనే ఈ నిషేధాన్ని అమలు చేసే ప్రయత్నం చేసినట్లువెల్లడవుతుంది. ఈ నిషేధం కారణంగా అత్యధిక ప్రయోజనం భారతదేశంలోని అతిపెద్ద కార్ల తయారీదారులలో ఒకటైన టాటా గ్రూప్ మాత్రమే పొందగలదు. ఢిల్లీలో కార్లపై ఈ నిషేధం ప్రధానంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చే ఓ స్వచ్ఛంద సంస్థ సిఫార్సుల ఆధారంగా జరగడం గమనిస్తే ఇదంతా ఓ పెద్ద కార్పొరేట్ మోసంగా స్పష్టం అవుతుంది. టాటా గ్రూప్‌లకు చెందిన ట్రస్ట్‌ల నుండి ప్రధానంగా విరాళాలు పొందుతున్న ఓ పర్యావరణ సంస్థ 2020లో విడుదల చేసిన నివేదిక సిఫార్సులను బట్టి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. వాస్తవానికి గతంలో షీలా దీక్షిత్ ప్రభుత్వం సమయం నుండే ఇటువంటి ప్రతిపాదనలు వస్తున్నాయి. అయితే అప్పటి నుండి ఏ ప్రభుత్వం కూడా వీటి అమలు పట్ల ఆసక్తి చూపలేదు. కానీ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో టాటా గ్రూప్ నుండి భారీగా విరాళాలు పొందడంతో అధికారంలోకి రాగానే ఢిల్లీ ప్రభుత్వం దీని అమలు పట్ల ఆసక్తి చూపినట్లు విమర్శలు చెలరేగుతున్నాయి. మీడియాను ప్రభావితం చేయడంలో ఇతర కార్పొరేట్ కంపెనీలకు భిన్నమైన ప్రజాసంబంధాల వ్యవస్థ టాటా గ్రూప్‌కు ఉండడంతో ఈ నిషేధం వెనుక ప్రభుత్వాన్ని ప్రభావితం చేసిన ఇటువంటి అంశాలపై మీడియాలో చెప్పుకోదగిన చర్చలు జరగలేదు. ‘ఈ నిర్ణయం లక్షలాది కుటుంబాల దైనందిన జీవితాలను, జీవనోపాధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది. మా ప్రభుత్వం వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి పూర్తిగా కట్టుబడి ఉంది. పరిశుభ్రమైన, స్థిరమైన రవాణాకోసం దీర్ఘకాలిక పరిష్కారాలపై పనిచేస్తోంది’ అని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా తమ తప్పిదం నిర్ణయాన్ని అంగీకరిస్తూ పేర్కొనడం గమనార్హం. నిషేధం విధించే ముందు పర్యవసానాలను పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు 2018 నాటి సుప్రీం కోర్టు తీర్పును ప్రస్తావిస్తున్నది. 2018లో సుప్రీం కోర్టు తీర్పు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది. అదే విధంగా, 2014లో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వు కూడా 15 సంవత్సరాల కంటే పాత వాహనాలను బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ చేయడాన్ని నిషేధిస్తున్నది. అయితే, ఆ విధంగా మూకుమ్మడిగా ఇంధన నిషేధం సాధ్యం కాదని, సాంకేతిక సవాళ్ల కారణంగా దానిని అమలు చేయలేమని ఇప్పుడు ఢిల్లీ పర్యావరణ శాఖమంత్రి మంజిందర్ సింగ్ సిర్సా స్పష్టం చేస్తున్నారు. వాయు కాలుష్యం పర్యావరణంపై తీవ్ర దుష్ప్రభావం చూపడం, వాయు కాలుష్యంతో వాహనాల నుండి వచ్చే కాలుష్యమే ప్రధాన కారణం అవడం నిజమే అయినప్పటికీ ప్రపంచం ఎక్కడ కూడా వాహనాల వయస్సునుబట్టి వాటి కాలుష్య స్థాయిని నిర్ధారించే వరవడి లేదు. ఢిల్లీ ప్రభుత్వం విచిత్రంగా దీనిని కనుగొంది. ఢిల్లీలో, 62 లక్షల ‘ఎండ్-ఆఫ్-లైఫ్’ వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఈ నిషేధాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానితో నేరాలను నిరోధించలేని పోలీసులను పనికి, ఆసుపత్రులకు లేదా పాఠశాలలకు వెళ్లే వ్యక్తుల నుండి దాదాపు 200 వాహనాలను వెంబడించి స్వాధీనం చేసుకోవడానికి మోహరించారు.

కేవలం ఢిల్లీలోకి ప్రవేశించడం లేదా పెట్రోల్ పంపుల వద్ద ఆగడం అనే ‘నేరం’ కోసం వాహనదారులను శిక్షించే ప్రయత్నం చేశారు. వారి వాహనాలను బలవంతంగా లాక్కొని పౌరులను వేధించడంతో వినూత్నమైన వేధింపులకు దిగడం ద్వారా ఢిల్లీ ప్రభుత్వం తీవ్రమైన అపఖ్యాతిని మూటగట్టుకుంది. ఈ వాహన యజమానులలో చాలామంది కేవలం ఏడు సంవత్సరాల ఈఎంఐలను చెల్లించడం పూర్తి చేశారు. ఇప్పుడు, వారు కష్టపడి సంపాదించిన వాహనాలను ‘తుక్కు వాహనాలు’గా పరిగణించడంతో దిక్కుతోచక వారంతా దిగాలుపడ్డారు. ఢిల్లీలో వాయు కాలుష్యం చాలా ఎక్కువగా ఉండడంతో గాలి నాణ్యతను పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. అంటే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాలుష్య నియంత్రణ (పియుసి) జారీచేసే సర్టిఫికెట్లను ప్రభుత్వమే విశ్వసింపలేని పరిస్థితి నెలకొంది. అభివృద్ధి చెందిన దేశాలు తమ పాత వాహనాలను ఒక పద్ధతి ప్రకార రోడ్ల మీదకు రాకుండా నివారిస్తాయి. వాహనాలను ఉద్గార ప్రమాణాలు, రహదారి యోగ్యత తనిఖీలు చేస్తాయి. అధిక కాలుష్యం కలిగించే వాహనాలను దశలవారీగా తొలగిస్తాయి.అంతేకానీ వాహనాల వయస్సును ప్రామాణికంగా తీసుకోవు. ముఖ్యంగా అమెరికాలో వాహనం వయస్సును ప్రామాణికంగా తీసుకోరు. కాలిఫోర్నియాలో స్మోగ్ చెక్ చేసి, వాహనాలు రోడ్డు మీద తిరగాలా? వద్దా? అనేది నిర్ణయిస్తారు. లండన్, పారిస్, బెర్లిన్ లలో సైతం తక్కువ ఉద్గార మండలం (ఎల్ఈజెడ్), అతి తక్కువ ఉద్గార మండలం (యుఎల్ఇజి) ఆధారంగా పాత వాహనాలను నిషేధించడం లేదా భారీ రుసుములు వసూలు చేయడం గానీ చేస్తారు. జర్మనీలో 3 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సున్న అన్ని కార్లకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అత్యంత కఠినమైన రహదారి యోగ్యత, ఉద్గార పరీక్షలను చేస్తారు. అందులో పాస్ అయితేనే వాటిని రోడ్డు మీదకు అనుమతిస్తారు. ఢిల్లీలో 10 నుండి 15 సంవత్సరాల పాత వాహనాలకు ఇంధనం ఇవ్వొద్దని ప్రభుత్వం ఆదేశించడం దేశ రాజధానిలోని సామాన్య ప్రజలను దోచుకోవడానికి జరిగిన ఓ పెద్ద కుట్రగా మాజీ మంత్రి, ఆప్ నేత మనీష్ సిసోడియా ఆరోపించారు. 18 లక్షల కార్లు, 41 లక్షల బైక్‌లు ఢిల్లీలో ఉన్నాయని చెబుతూ మొత్తం 61 లక్షల కుటుంబాలు బిజెపి నిర్ణయం కారణంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విధానం వల్ల పేదలకు నష్టం చేకూరుతుందని సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది. వాహనాలను ఆధునీకరించాలని భావిస్తే, ఐరోపా, అమెరికా తరహా పద్ధతులను అవలంబించాలని, కఠినమైన, పారదర్శకమైన ఉద్గార పరీక్ష వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. గ్రీన్ జోన్లలో దశలవారీగా పాతవాహనాలను తొలగించాలని భావిస్తున్నారు. ఢిల్లీలో అమల్లోకి తేనున్న ఈ పద్ధతిని త్వరలోనే ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ అయితే అది శాస్త్రీయంగా జరగాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.ఈ నిర్ణయంపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండటంతో నిషేధం అమలును నిలిపివేయక ఢిల్లీ ప్రభుత్వానికి తప్పలేదు. పలు సాంకేతిక సమస్యల వల్ల పాత వాహనాలకు ఇంధన నిషేధం కష్టసాధ్యమని గ్రహించినట్టు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా చెప్పడం గమనార్హం. అంటే, సాంకేతికమైన వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా, కేవలం కార్ల కంపెనీలకు ప్రయోజనం కల్పించడం కోసం, వారినుండి వస్తున్న ఒత్తిడుల మేరకు హడావుడిగా ప్రభుత్వం ఈ నిషేధాన్ని అమలు చేసే ప్రయత్నం చేసినట్లు స్పష్టం అవుతుంది. తమ వాహనాలను ఎంతో ప్రేమతో చూసుకునే వ్యక్తులకు కష్టం కలిగించే బదులు, సరిగా నిర్వహించని వాహనాలను స్వాధీనం చేసుకునే ఓ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలపడం ద్వారా ఏదో విధంగా ఈ నిషేధాన్ని అమలు చేసే మార్గాల గురించి అన్వేషిస్తున్నట్లు సంకేతం ఇచ్చారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

మొదటి పేజీ తరువాయి

వీటన్నింటినీ చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బీసీ డెడికేటేడ్ కమిషన్ ను నియమించింది. రాష్ట్ర ప్రణాళిక విభాగం అధ్వర్యంలో కుల గణన చేపట్టింది. వీటి ఆధారంగానే అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదం చేసుకుంది.

అందుబాటులో ఉన్న ఎంపిరికల్ డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని తీర్మానించింది. బీసీల రిజర్వేషన్ల ను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్ గా, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్ గా, జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం యూనిట్ గా పరిగణిస్తారు.

2. బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ చట్టంలో చేయాల్సిన సవరణలకు అవసరమైన చర్యలు చేపడుతుంది.

3. రాష్ట్రంలో కొత్తగా రెండు ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఎయిమిటీ (AMITY) యూనివర్సిటీ, సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ (Saint Marys Rehabilitation) యూనివర్సిటీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. %ూవీ౫% యూనివర్సిటీలో మన తెలంగాణ విద్యార్థులకు, అంటే మన స్థానిక విద్యార్థులకు 50 శాతం అడ్మిషన్లకు అవకాశం కల్పించాలనే నిబంధనను ప్రభుత్వం విధించింది.

4. సంగారెడ్డి జిల్లాలో ఇటీవల రెండు కొత్త మున్సిపాలిటీలు ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పడ్డ జిన్నారం, ఇంద్రీశం మున్సిపాలిటీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

5. రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. వచ్చే కేబినేట్ సమావేశంలోపు కమిటీ తమ నివేదికను అందించాలని గడువు నిర్ణయించింది. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పశు సంవర్థక శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ను, కొత్తగా నిర్మించే గోశాల డిజైన్లను మంత్రివర్గ భేటీలో ప్రదర్శించారు.

రాష్ట్రంలో 306 గోశాలలున్నాయి. హైదరాబాద్లో ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలో అత్యాధునికంగా గోశాలలు నిర్మించాలని నిర్ణయించారు. వీటితో పాటు రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధాన పత్రం రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

6. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

కొత్త సంప్రదాయం

ఈసారి రాష్ట్ర మంత్రివర్గం కేబినేట్ భేటీలకు సంబంధించి కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించింది.

ఇప్పటివరకు జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, అమలుపై సమీక్ష జరిపింది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి ఇప్పటి వరకు 18 కేబినెట్ సమావేశాలు జరిగాయి. ఈరోజు 19వ సమావేశం జిరగింది. గతంలో జరిగిన సమావేశాల్లో మొత్తం 327 అంశాలను చర్చించింది. వీటిలో 321 అంశాలను కేబినేట్ ఆమోదించింది. వీటి అమలు పురోగతిని శాఖలవారీగా అధికారులతో మంత్రివర్గం చర్చించింది.

కొత్తగా 22 వేల ఉద్యోగాలు

ఈ ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. వీటితో పాటు మరో 17084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. కొత్తగా 22033 ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం చర్చించింది.

వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రతీ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థిక శాఖను మంత్రివర్గం ఆదేశించింది.



ప్రభుత్వ ఉద్యోగుల హాజరుతో పాటు విధినిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీ కి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది.

## భువనగిరి జిల్లా కేంద్రంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో మీడియా సమావేశం లో మాట్లాడుతూ



యాదాద్రి భువనగిరి జిల్లా కెసిఆర్ మిగులు బడ్జెట్ తో అధికారంలోకి వచ్చి 8 లక్షల కోట్ల అప్పు చేశాడు

తెచ్చిన అప్పును సక్రమంగా వినియోగించుంటే రాష్ట్రం ఎప్పుడో అభివృద్ధి చందేది

ఆంధ్రా తెలంగాణ సెంటిమెంట్ ను మళ్ళీ తెర మీదకు తెచ్చే కుట్ర చేస్తున్నారు

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తత తో ఉండండి మళ్ళీ కుట్ర చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి

గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ లకే పరిమితమైంది మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 60000 ఉద్యోగాలు ఇచ్చాం

హరీష్ రావు కేటీఆర్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును రగిలించే ప్రయత్నం చేస్తున్నారు

ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అప్రమత్తంగా ఉండాలి

బనకచర్ల బంకను మన రుద్దుదామని ప్రయత్నం చేస్తున్నారు

ఆరు నూరైనా బనకచర్ల ప్రాజెక్టును కానివ్వము

కేటీఆర్ నువు ఆక్సిల్ ఎమ్మెల్యే వి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి నీది కాదు....

మీ నయనను చర్చకు సిద్ధం చెయ్యి

తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ మొదటి అపెక్స్ కమిటీ లోనే మనకు రావలసిన నీళ్లపై కొట్లాడవలసి ఉంటే ఈ సమస్య ఉండేది కాదు

కృష్ణాజిల్లాలో తెలంగాణకు రావలసిన 299 టీఎంసీలను 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు వాడుకోలేదు

మేము అధికారంలోకి వచ్చిన తరువాత గత సంవత్సరము 280 టీఎంసీలను వాడుకున్నాము

కృష్ణా జలాల నది నదిపై కాంగ్రెస్ పార్టీ అయాములో ప్రాజెక్టులు ప్రారంభించారు కావున కమిషన్ రావని గోదావరిపై కాళేశ్వరం కట్టడానికి పూనుకున్నాడు

కాళేశ్వరం ప్రాజెక్టు వలన ఉత్తర తెలంగాణకు తప్ప దక్షిణ తెలంగాణకు లాభం లేదు

కాంగ్రెస్ పార్టీ ఆయామ్ లో సగం పూర్తయిన ఎస్ఎల్బీసీ, రంగారెడ్డి టన్నెల్లు 6000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే లక్షల ఎకరాలు సాగునీరుకు అందుబాటులోకి వచ్చేది

కేటీఆర్ నీవు ఒక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి కాదు

చాలెంజ్ చేయాలంటే ప్రతిపక్ష నాయకుడు అయిన కేసీఆర్ చేయాలి కానీ నువ్వు కాదు

నీకు దమ్ముంటే కేసీఆర్ దగ్గర నుంచి ప్రతిపక్ష హోదా తెచ్చుకొని చాలెంజ్ చేయి

కెసిఆర్ రెండు లక్షల కోట్లు ఖర్చు చేసి గోదావరికి జలాలు 948 టీఎంసీలు కాపాడుకోలేకపోయాడు

## హైదరాబాద్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం..
## గాలి పీలిస్తే రోగాలే! - కోట్లు ఖర్చుచేసినా కాలుష్యాన్ని తగ్గించలేని పరిస్థితి

హైదరాబాద్, జులై 10 వాయు కాలుష్యంలో ప్రధాన ఉద్గారాలలో పీఎం-10 - హైదరాబాద్, సంగారెడ్డిలలో ఘనపు మీటరుకు 81 మైక్రో గ్రాములుగా నమోద - నాలుగేళ్లలో వాయుకాలుష్య నియంత్రణకు రూ.455.30 కోట్లు ఖర్చు అవుతుంది హైదరాబాద్?లో పెరుగుతున్న వాయు కాలుష్యం.. దిల్లీ తరహాలో.. వచ్చింది మాస్క్ లేకుండా రోడ్లపైకి వస్తున్నారా? - అయితే జాగ్రత్త ప్రజల ప్రాణాలను హరిస్తున్న వాయు కాలుష్య నియంత్రణకు రూ.వందల కోట్లు ఖర్చు చేసినా ఫలితం రాలేదు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగాం(ఎన్సీఏపీ)లో భాగంగా రాష్ట్రంలో ఐదేళ్ల కిందట చేపట్టిన కార్యాచరణ లక్ష్యం చేరలేదు. నాలుగేళ్లుగా నిధులు ఖర్చు చేస్తున్నా హైదరాబాద్, సంగారెడ్డిలలో వాయుకాలుష్యం ఆందోళనకర స్థాయిలోనే నమోదవుతోంది. ముఖ్యంగా పీఎం-10 సూక్ష్మ ధూళికణాలు స్వచ్ఛమైన గాలిని దూరం చేస్తూ లక్షల మంది ప్రజలపై దుష్ప్రభావం చూపుతున్నాయి.

100 శాతం అధికంగా నమోదు : సీపీసీబీ నిర్దేశించన ప్రమాణాల కంటే మన వద్ద వాయుకాలుష్యం దాదాపు 33 శాతం అధికంగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే 100శాతం అధికంగా నమోదవుతోంది. వాయు కాలుష్యంలో ప్రధాన ఉద్గారాలలో పీఎం (పార్టిక్యులేట్ మ్యాటర్)-10 అనే సూక్ష్మధూళి కణం ఒకటి. ఈ కణాలు ప్రతి ఘనపు మీటరు గాలిలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి(సీపీసీబీ) ప్రకారం 60 మైక్రోగ్రాముల వరకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) లెక్కల ప్రకారం 40 మైక్రోగ్రాముల వరకు ఉండాలి. దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో నగరాలు, పట్టణాల్లో ఈ స్థాయులకు మించి కణాలు ఉంటున్నాయి.

జాతీయ హరిత న్యాయస్థానం ఆదేశాలమేరకు ఈ కారణాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ హరిత న్యాయస్థానం 2018 లో ఇచ్చిన ఆదేశాలమేరుకు కేంద్ర పర్యావరణ శాఖ రంగప్రవేశం చేసింది. దేశంలోని 131 నగరాలు, పట్టణాలలో దీన్ని ఘనపు మీటరు గాలిలో 60 మైక్రోగ్రాములకు తగ్గించాలనే లక్ష్యంతో 2019 నుంచి ఎన్? సీఏపీకి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో హైదరాబాద్ (పటాన్‌చెరు సహా), నల్గొండ, సంగారెడ్డిలను ఎంపిక చేశారు. కార్యక్రమం అమలుకు రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో నాలుగు కమిటీలను వేశారు. ఐదేళ్లు గడిచినా లక్ష్యం నెరవేరలేదు. కేంద్రం నుంచి నాలుగేళ్లలో రూ.603.54 కోట్లు విడుదలయ్యాయి. వాటిలో రూ.455.30 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇది 75.44 శాతానికి సమానం.టీజీఎస్ఆర్టీసీకి 200 విద్యుత్ బస్సులు : హైదరాబాద్, సంగారెడ్డిలలో పీఎం-10 ఏకంగా ఘనపు మీటరుకు 81 మైక్రో గ్రాములుగా నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. నివేదికల ఆధారంగా 2022-23 నుంచి 608 రోడ్లపై తారు వేసి, సిమెంటు పేవ్‌మెంట్ పనులు చేశారు. 25 వేలకు పైగా గుంతలను పూడ్చారు. ఆరు రోడ్లు ఊడ్చే యంత్రాలను కొన్నారు. నాలుగు అద్దెకు తీసుకున్నారు. టీజీఎస్ఆర్టీసీకి 200 విద్యుత్ బస్సులను కొన్నారు. టీఎస్ రెడ్కో ఆధ్వర్యంలో 150 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 92 అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నళ్లు బిగించి, 189 సిగ్నళ్లను నిర్వహిస్తున్నారు.

తీసుకోవాల్సిన చర్యలు : కాలుష్య నియంత్రణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయడం, వాయు కాలుష్యకారక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవడం, కాలం చెల్లిన వాహనాల కట్టడి, రహదారుల విస్తరణ, రోడ్ల పక్కన మొక్కల్ని పెద్దఎత్తున నాటడం, ట్రాఫిక్ సిగ్నళ్ల ఆధునికీకరణ, వాయు కాలుష్య మానిటరింగ్ స్టేషన్లను పెంచడం వంటి చర్యలు చేపడితే కాలుష్య నియంత్రణలో లక్ష్యం చేరవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఎంపికచేసిన నగరాల్లో కాలుష్య ఉద్గారాలు :

| సంవత్సరం | హైదారాబాద్ | నల్గొండ |
|---|---|---|
| సంగారెడ్డి2019-20 | 86 | 59 |
| 87,2020-21 | 88 | 60 |
| 77,2021-22 | 88 | 70 |
| 83,2022-23 | 83 | 55 |
| 86 | | |
| 2023-2481 | 59 | 81 |

హైదరాబాద్?లో పెరుగుతున్న వాయు కాలుష్యం.దిల్లీ తరహాలో

మాస్క్ లేకుండా రోడ్లపైకి వస్తున్నారా? - అయితే జాగ్రత్త పడవలసి అవసరం వచ్చింది వాయిస్ కాలుష్యం ఆపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్న అవసరం ఉందని తెలుస్తుంది

# బాబు అదిరిపోయే స్కెచ్

విజయవాడ, జూలై 10, ఏపీలో కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు. అందుకే చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. ఇప్పుడు తెలుగుదేశం విపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట ఇన్చార్జిల నియామకం పై దృష్టి పెట్టింది. 11చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడంతో అక్కడ టిడిపి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేయాలని చూస్తోంది. ఇంకోవైపు జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు ప్రారంభించింది. అయితే ఇక్కడ ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలపై దూకుడు ప్రదర్శించకుండా.. సమన్వయంతో వ్యవహరించే వారికి ఇన్చార్జులుగా నియమించాలని చూస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాలు తీసుకుంటోంది.జనసేన తో పాటు బిజెపి గెలిచిన చోట్ల వైసిపి క్యాడర్ పెద్ద ఎత్తున చేరింది. అయితే వారితో ఎన్నికల సమయంలో ఇబ్బందులు తప్పవు. అందుకే క్షేత్రస్థాయిలో బలమున్న టిడిపి క్యాడర్ను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే టిడిపి అధినేత చంద్రబాబు మంచి ఆలోచన చేశారు. అక్కడ జనసేన, బిజెపి ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే వారికి ఇంచార్జ్ పదవులు కట్టబెట్టనున్నారు. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో వర్మ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. అయితే అదే నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం పెద్ద ఎత్తున జనసేనలో చేరింది. వారు అప్పటి సీన్ క్రియేట్ చేసుకున్నారు. దానినే ప్రశ్నిస్తున్నారు వర్మ. అయితే అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్. అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది చంద్రబాబు ప్లాన్. అందుకే ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే.. సమర్థవంతమైన నేతలకి అక్కడ బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.ప్రధానంగా జనసేన ఉభయగోదావరి తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా విజయం సాధించింది. ఆయా చోట్ల తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. దానిని కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి ఉత్తమం. జనసేన తో పాటు బిజెపికి సీట్లు కేటాయించే నియోజకవర్గాల్లో టిడిపి కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. అది పవన్ కళ్యాణ్ తో పాటు బిజెపి నాయకత్వానికి తెలుసు. అందుకే చంద్రబాబు ఆ రెండు పార్టీల నాయకత్వాలతో ఆలోచన చేస్తున్నారు. టిడిపి ఇన్చార్జ్ ల నియామకంపై కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల.. వారి సిఫారసు తోనే టిడిపి ఇన్చార్జిలను నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.మూడు పార్టీల మధ్య సమన్వయ లోపంతో రాజకీయంగా లబ్ధి పొందాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి వ్యూహంతో ఉంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది నేతలు కూటమి పార్టీల వైపు వెళ్లారు. వారు వచ్చే ఎన్నికల నాటికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని ఒక అంచనాలు ఉన్నాయి. పేరుకే వారి కూటమి పార్టీలో చేరారు కానీ.. అక్కడ విభేదాలు సృష్టించేందుకు వెళ్లారని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి వారి విషయాన్ని ముందే గ్రహించారు సీఎం చంద్రబాబు. వారిని వలస పక్షులతో పోల్చారు. అందుకే ఇప్పుడు టిడిపి ఇన్చార్జిల నియామకంలో.. ఆ రెండు పార్టీల అభిప్రాయాలను తీసుకొనున్నారు. మూడు పార్టీల శ్రేణుల మధ్య సమన్వయ సాధనకు.. ఎటువంటి లోపాలు తలెత్తకుండా ద్వితీయ శ్రేణి నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని చంద్రబాబు చూస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# వేమిరెడ్డికి కలిసి రాని రాజకీయాలు

నెల్లూరు, జూలై 10, నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకత ఉంది. ఆయన రాజకీయాల్లోకి రాకముందు నుంచి స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు జిల్లాల్లో అనేక గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా ఆరోగ్యం విషయంలో కూడా ప్రజలకు అండగా నిలిచే కుటుంబంగా పేరు తెచ్చుకుంది. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు, చేసిన పనులు ఆయనకు మంచి పేరును తెచ్చి పెట్టాయి.

అలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మాత్రమే బద్నాం అవుతుంది. రాజకీయాల్లోకి వస్తే అంతే. ఎంత సేవ చేసినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వేమిరెడ్డి కాదు.. ఎంతటి వారికైనా విమర్శలు తప్పవు.అలాంటి పరిస్థితుల్లోనే ప్రస్తుతం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం ఉంది. రాజకీయాల్లోకి రాకముందు నెల్లూరు జిల్లాకు మాత్రమే వీరు సుపరిచితం. ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం, చేయి చాచిన వారికి లేదనకుండా గుప్త దానాలు చేయడం వేమిరెడ్డి కుటుంబానికి అలవాటు. అలాంటిది సహజంగానే డబ్బు ఎక్కువై, సేవా నిరతితో జనానికి దగ్గర కావడంతో రాజకీయాల్లోకి రావాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్ష తొలుత వైసీపీ నెరవేర్చింది. ఆర్థికంగా బలవంతుడైన, సామాజికవర్గంగా శక్తివంతుడైన వేమిరెడ్డిని తొలుత వైసీపీ గుర్తించి రాజ్యసభ సభ్యుడిగా చేసింది. అయితే 2024 ఎన్నికలకు ముందుకు వేమిరెడ్డికి రాజకీయాలపై మరింత మక్కువ పెరిగింది.నెల్లూరు జిల్లాపై తన దైన ముద్ర ఉండాలని, తాను శాసించాలని భావించారు.

అందుకే కొన్ని సీట్లు ఆశించారు. కానీ జగన్ మాత్రం అందుకు అంగీకరించలేదు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లారు. నిజానికి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు బలమైన నేత టీడీపీ నేత ఎవరూ లేరు. నెల్లూరు జిల్లా వైసీపీ?కి కంచుకోట కావడంతో ఆ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకోవడం కష్టంగా మారింది. 2024 ఎన్నికలకు ముందు వరకూ నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పార్టీ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. తాను మరోసారి సర్వేపల్లి నుంచి పోటీ చేస్తానని ఆయన చెప్పడంతో పార్లమెంటు అభ్యర్థి కోసం టీడీపీకి పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి రాక పార్టీకి ప్లస్ అయింది.టీడీపీలోకి వస్తూనే తాను నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడిగా పోటీ చేశారు. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ సూపర్ విక్టరీని సాధించింది. ఇద్దరూ గెలిచారు. అప్పటి నుంచి వేమిరెడ్డి కుటుంబంపై వివాదాలు ప్రారంభమయ్యాయి. అప్పటి వరకూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లే కుటుంబం వీధిలోకి రావడానికి రాజకీయాలే కారణమన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఉంటే ప్రత్యర్థులు వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడరు. రాజకీయాలు ఒక బురద అని తెలిసి కూడా అందులో కాలు మోపడమే వేమిరెడ్డి కుటుంబం చేసిన తప్పులా కనిపిస్తుంది. మరి ఆ బురదను కడుక్కోవాలే తప్ప మరేమీ చేయలేని పరిస్థితి ఎవరికైనా ఉంటుంది.

# ఆ ఒక్క నియోజకవర్గమేనా

విజయవాడ, జూలై 10, కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయింది. గత ఎన్నికల్లో జనసేన 21 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో పోటీ చేసి విజయం సాధించింది. అయితే జనసేన అధినేతగా పవన్ కళ్యాణ్ ఎన్నికలకు ముందు ఆయా నియోజకవర్గాల్లో పర్యటించి వచ్చారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కూటమిలోని ఇతర పార్టీల అభ్యర్థుల తరుపున కూడా ప్రచారం చేసినప్పటికీ తన పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎన్నికలకు ముందు పర్యటించిన జగన్ కనీసం గెలిచి ఏడాది గడుస్తున్నప్పటికీ ఆ నియోజకవర్గాలకు వెళ్లడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 21 శాసనసభ నియోజకవర్గాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉంటే కనీసం అక్కడ పర్యటించేందుకు కూడా పవన్ కళ్యాణ్ కు తీరికలేదా? అని ప్రశ్నిస్తున్నారు. తాము ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజకవర్గాల్లో అధికారులు తమ మాట వినడం లేదని, అక్కడ టీడీపీ ఇన్ ఛార్జుల మాటే చెల్లుబాటు అవుతుందని, తమను అధికారంలో ఉన్న వారిగా అధికారులు కూడా పరిగణించడం లేదని ఎమ్మెల్యేలు మొత్తుకుంటున్నా అటు వైపు జనసేనాని చూడకపోవడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. కనీసం హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు సాధించిన తన విజయానికి కారణమైన నియోజకవర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు కూడా పవన్ కళ్యాణ్ సమయాన్ని వెచ్చించకపోవడంపై నేతలు నిరాశ చెందుతున్నారు. స్థానిక కార్యకర్తలు కూడా పవన్ కళ్యాణ్ ను ఎప్పుడు నియోజకవర్గానికి తీసుకువస్తారని ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో తమ నియోజకవర్గాల్లో పేరుకుపోయిన సమస్యలను చెప్పుకుందామంటే పవన్ కళ్యాణ్ కనీసం ఇటు వైపు చూడకపోవడమేంటన్నది ఎమ్మెల్యేలు కూడా నిరాశ చెందుతున్నారు. పవన్ కళ్యాణ్ తమ నియోజకవర్గానికి ఒకసారి వచ్చి ప్రజలతో కలిసి బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా వివరిస్తే బాగుంటుందని చెబుతున్నారు. ప్రజల్లో పవన్ కళ్యాణ్ నోటి ద్వారా వచ్చే మాటలకు ఎక్కువ విశ్వసనీయత ఉంటుందని, తాము మరోసారి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, మరొకసారి ఈ నియోజకవర్గం నుంచి గెలవాలన్నా పవన్ పర్యటనలను నియోజకవర్గాల్లో చేయాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. షూటింగ్ లవల్లనేనంటూ అసలు తాను ప్రాతినిధ్యం వహించిన పిఠాపురం నియోజకవర్గానికే పవన్ కళ్యాణ్ చుట్టపు చూపుగా వచ్చిపోతున్నారని, ఇక 20 నియోజకవర్గాల్లో ఎలా పర్యటిస్తారని కొందరు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు.

అయితే పవన్ కళ్యాణ్ జిల్లాల పర్యటన ఆయన గతంలో అంగీకరించిన సినిమాల షూటింగ్ ల కారణంగా వాయిదా పడుతూ వస్తుందని, త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించడానికి ప్లాన్ చే?స్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయినాసరే ఏడాదయినా ఓటేసిన తమను పట్టించుకోలేదన్న ఆవేదనలో ప్రజలు ఉన్నారని, పవన్ కళ్యాణ్ కనీసం వారానికి ఒక నియోజకవర్గంలోనయినా పర్యటించాలని జనసేన ఎమ్మెల్యేలు కోరుతున్నారు. మరి పవన్ పర్యటనలు ఇకమీదైనా ఉంటాయా? లేదా? అన్నదితేలాల్సి ఉంది.

## పోలీస్ స్టేషన్ కు చేరిన కోడి పంచాయితీ

నల్లగొండ నకిరేకల్ మండలం గొల్లగూడెంకు చెందిన గంగమ్మ అనే వృద్ధురాలికి పెంపుడు కోడి ఉంది. ఆ కోడి ప్రతిరోజు ఆరు బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంది. గంగమ్మ ఇంటి పక్కనే ఉన్న రాకేష్ ఇంట్లోని గడ్డివాము వద్ద గింజలు తినేది. అయితే తన గడ్డివాములో గంగమ్మ కోడి గింజలు తింటుందనే ఆగ్రహంతో రాకేష్ కర్రతో కొట్టడంతో కోడి కాళ్లు విరిగిపోయాయి. తన కోడి కాళ్లు విరగొట్టిన రాకేష్ పై కేసు నమోదు చేయాలంటూ గంగమ్మ బోరున విలపిస్తూ రాత్రి నకిరేకల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఇలాంటి గొడవలు సాధారణమే అంటూ కేసులు ఎందుకు..కోడికి ఎంత రేటో చెప్పు.. రాకేష్ తో డబ్బులు ఇప్పిస్తామని పోలీసులు చెప్పారు.

నా కళ్ళముందే నా కోడిని కర్రతో కొట్టి కాళ్లు విరగొట్టాడని.. నాకు డబ్బులు వద్దు ఏమి వద్దు రాకేష్ కు శిక్ష పడాల్సిందేనంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. నా కోడికి జరిగినట్లు ఊళ్లో ఏ కోడికి జరగకూడదు అని గంగమ్మ పోలీసులతో వాగ్వాదానికి దిగింది. గంగమ్మకు సర్ది చెప్పేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినా వినలేదు. దీంతో చేసేది ఏమీ లేక నకిరేకల్ పోలీసులు.. గ్రామానికి వచ్చి పంచాయతీని పరిష్కరిస్తామని సర్ది చెప్పారు. ప్రస్తుతానికి ఇంటికి వెళ్లి కోడికి వైద్యం చేయించుకోమని చెప్పి గంగమ్మను ఇంటికి పంపించేశారు. ఈ కోడి పంచాయితీని ఎలా పరిష్కరించాలో అర్థం కాక పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.

# జగన్ పర్యటనలు ఎలా మారుతున్నాయి...



తిరుపతి జూలై 10, వైసీపీ అధినేత జగన్ పర్యటనలు అంటేనే టెన్షన్ మధ్య సాగుతున్నాయి. నిజానికి ఇది కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాదు స్థానిక పోలీసులకు కూడా తలనొప్పిగా తయారయింది. జగన్ జిల్లాలకు వస్తున్నారంటే పోలీసులతో పాటు సిబ్బంది కూడా భయపడిపోతున్నారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని హెచ్చరికలుచేసినా బేఖాతరు చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ వివిధ వర్గాల సమస్యలపై జిల్లాలను పర్యటిస్తున్నారు. అయితే ఆయన పర్యటనలు వరసగా వివాదం అవుతుండటం, ఏదో ఒక అనుకోని ఘటనలు జరుగుతుండటంతో శాంతిభద్రతల సమస్యగా మారుతుంది. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జరగాల్సిన నష్టం రిగిపోతూనే ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీకి సమస్యలను అడ్రస్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అధికారంలో ఉన్నప్పుడు కనపడని సమస్యలు అధికారం లేనప్పుడు కనిపిస్తాయి. అది చంద్రబాబుకు అయినా.. జగన్ కు అయినా అంతే. కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. ఏ మాత్రం అవకాశం ఉన్నా వెంటనే ప్రతిపక్ష నేతలు అక్కడకు వెళ్లి పరామర్శించి తాము ఉన్నామని ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తారు. నిజానికి ప్రతిపక్ష నేతలు ఎవరు ఎన్ని పర్యటనలు చేసినా ఆ సమస్యలు పరిష్కారం కావు. అధికారంలో ఉన్న పార్టీ మాత్రమే సమస్యలను పరిష్కరించేందుకు అవకాశముంటుంది. అది గిట్టుబాటు ధరలైనా? మరొకటైనా పవర్ లో ఉన్న పార్టీ స్పందిస్తేనే అనుకూలమైన నిర్ణయం వస్తుంది అది తెలిసినా ప్రజలు మాత్రం ప్రతిపక్ష నేతలు తమ వద్దకు వస్తే బాహ్య ప్రపంచానికి తెలుస్తుందని నమ్ముతారు. ఉదాహరణకు మిర్చి రైతుల సమస్యలపై గిట్టుబాటు ధరలు రావడం లేదని జగన్ గుంటూరు పర్యటనలు చేశారు. తర్వాత కొంత అధికార పార్టీలో హడావిడి కనిపించింది. ఆ సమస్య మళ్లీ ఇక కనిపించలేదు. ఇక పొగాకు కు మద్దతు ధర కల్పించాలంటూ రైతులు ఇబ్బందులు పడుతుండటంతో జగన్ పొదిల పర్యటన చేపట్టారు. తర్వాత కేంద్ర మంత్రి వచ్చి పొగాకు బోర్డును సందర్శించి వెళ్లారు. తర్వాత ఆ సమస్య పరిష్కారం అయిందో లేదో తెలియదు. ఇప్పుడు జగన్ బంగారు పాళ్యం పర్యటనలోనూ మామిడి రైతులు పరామర్శించారు. అయితే ఇది కూడా నాలుగు రోజుల తర్వాత అంతే. కానీ జగన్ పర్యటనల్లో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్యకర్తలు భారీగా తరలి వస్తుండటంతో పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. పొదిలి పర్యటనలో టీడీపీ కార్యకర్తలకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ జరిగింది. జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో ఒక వ్యక్తి మరణించడం కలకలం రేపింది. దీనిపై జగన్ తో పాటు పలువురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈరోజు తాజాగా బంగారుపాళ్యం ఘటనలో కార్యకర్తలు పోలీసుల లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడ్డారు. జగన్ పర్యటనలు కొన్ని రోజుల ముందు హైటెన్షన్ మధ్య కొనసాగుతుండటంతో పోలీసులకు తలనొప్పిగా తయారయ్యాయి. అలాగని పర్యటనలకు అడ్డు చెప్పలేరు. నిబంధనలు పెట్టినా అమలు కావు. మరి మరో నాలుగేళ్లు ఇలాగే కొనసాగాల్సిందేనా? అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

జగన్ ది విధ్వంస యాత్రే : అచ్చెన్నాయుడు

జగన్ పర్యటన సినిమాసెట్టింగ్ మాదిరిగాఉందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ లేని సమస్యను సృష్టించేందుకు జగన్ పర్యటనలు చేస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాల్లో 99 శాతం మామిడి కొనుగోళ్లు పూర్తయ్యాయన్న అచ్చెన్నాయుడు పరిష్కారం కోసం కాదు..ప్రచారం కోసమే వాళ్ల ఆరాటమని, జనసమీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. డబ్బులు ఖర్చు పెట్టి మరీ జనాలను తీసుకొస్తున్నారని అన్నారు. ఆరు కిలోమీటర్ల దూరంలో హెలిప్యాడ్‌కు అనుమతి కావాలన్నారని, వంద మీటర్ల దూరంలో అనుమతి ఇస్తామంటే ఒప్పుకోరని తెలిపారు. హెలిప్యాడ్ దగ్గరకు వచ్చి విధ్వంసం చేస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. క్రిమినల్ ఆలోచనలు, సెట్టింగ్‌లతోనే ఇలాంటి కార్యక్రమాలు చేశారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ నేతకు చెందిన పొలంలో పండిన మామిడి పండ్లను తెచ్చి రోడ్లపైకి పోసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు నటించారని, జగన్ విపక్షంలో ఉండి కూడా విధ్వంసాన్ని సృష్టించేలా ప్రవర్తిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

ప్రతి చోట బలప్రదర్శనే

సత్యసాయి, పల్నాడు జిల్లాల్లో ఎదురైన పరిణామాలు దృష్ట్యా చిత్తూరు పోలీసులు ముందుగానే ఆంక్షలు విధించారు. పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో అపశృతులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. సింగయ్య అనే వృద్ధుడు జగన్మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు కింద పడి చనిపోయాడు. మరో ఇద్దరూ జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ మూలంగా చనిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే ఇప్పుడు మామిడి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ జగన్మోహన్ రెడ్డి నేరుగా వారిని పరామర్శించేందుకు బయలుదేరారు. అయితే సీజన్ దాటిన తర్వాత పరామర్శ ఏమిటన్న విమర్శ వినిపిస్తోంది. కేవలం ఇది రాజకీయ కోణంలో చేస్తున్న పర్యటనగా మిగతా రాజకీయ పక్షాలు అభివర్ణిస్తున్నాయి. కానీ జగన్ ఇవేవీ పట్టించుకోలేదు.మరోవైపు నిన్ననే చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జగన్ పర్యటనలో కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అలా నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించారు. కానీ కనీస స్థాయిలో కూడా వైసిపి నేతలు దీనిని పట్టించుకోలేదు. భారీగా జన సమీకరణ చేశారు. అడుగడుగునా ఆంక్షలు అధిగమించారు. బంగారుపాళ్యంలోని మార్కెట్ యార్డులో 500 మందికి మించి ఉండకూడదని పోలీసులు తేల్చి చెప్పారు. కానీ వేలాది మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుగానే మార్కెట్ యార్డులోకి చొచ్చుకొచ్చాయి. మరోవైపు భారీగా జన సమీకరణ నడుమ కాన్వాయ్ నడుస్తుండగా.. విజయానంద రెడ్డి అనే వైసీపీ నేత కింద పడిపోయారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించాల్సిన పరిస్థితి ఎదురయింది. అయితే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు

# ప్రసన్నకుమార్ రెడ్డిపై వరుస కేసులు

నెల్లూరు, జూలై 10, కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదైంది. మరోవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సైతం ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మహిళా సమాజం తరపున వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి సంఘీభావం తెలిపారు. మహిళలను కించపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భువనేశ్వరి కోరారు.నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదైంది. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా నెల్లూరు జిల్లా కోవూరు పోలీసులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. త్వరలోనే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేసే అవకాశం ఉందికోవూరు నియోజకవర్గంలోని పడుగుపాడులో జరిగిన వైసీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అనంతరం సోమవారం రాత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై కొంతమంది దాడి చేశారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై కొందరు మూకుమ్మడిగా దాడి చేసి కారు, ఇంట్లోని ఫర్నిచర్, కుర్చీలను విరగ్గొట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ మహిళా కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేశారు. తాజాగా ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా కోవూరు పోలీసులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మీద కేసు నమోదు చేశారు. త్వరలోనే విచారణకు పిలిచే అవకాశం ఉంది.నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి.. నారా భువనేశ్వరి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు." కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిపై చేసిన అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ కఠినమైన సమయంలో ప్రశాంతి రెడ్డి గారికి సంఘీభావం ప్రకటిస్తున్నాను. మహిళల వ్యక్తిత్వ హననం చేసే విధంగా వారు తరుచూ చేస్తున్న వ్యాఖ్యలు మహిళా సమాజంపై వారి అభిప్రాయాలు ఏంటో తెలియజేస్తున్నాయి. ఇలాంటి పోకడలను మహిళా లోకం ఎన్నటికీ క్షమించదు. “”రాజధాని రైతుల ఉద్యమ సమయంలో కావచ్చు, అమరావతి ప్రాంత మహిళలపై కావచ్చు. గతంలో ఇలాంటి దాడులు, వ్యాఖ్యలే చేశారు. అయితే స్త్రీలను ఇలాంటి పోకడల ద్వారా బలహీన పరచాలనే ప్రయత్నాలు ఫలించవు. నేటి తరం మహిళలు వీటిని తట్టుకుని మరింత దృఢంగా ముందుకు సాగుతారు అనడంలో సందేహం లేదు. అవమానకరమైన వ్యాఖ్యలు, ఆత్మగౌరవం దెబ్బతీసే చర్యలతో మహిళల విలువను, స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. స్త్రీలను గౌరవించే మన సంస్కృతిలో, దానిని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా అందరూ తిప్పికొట్టాలి. ఈరోజు, రేపు, ఎప్పుడైనా సరే, స్త్రీలను కించపరిచే, నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలను ఐక్యంగా ఎదిరించి మరింత బలంగా నిలబడదాం" అంటూ నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు

# దాడికి నాకు ఎలాంటి సంబధం లేదు

# మాజీ మంత్రి నారాయణ స్వామి

చిత్తూరు వైఎస్ జగన్ బంగారుపాళ్యం పర్యటనలో ఓ విలేకరిపై జరిగిన దాడి మీద మాజీ మంత్రి నారాయణ స్వామి వివరణ ఇచ్చారు. ‘ఈ ఘటనకు నాకు ఎలాంటి సంబంధం లేదు. మంత్రి లోకేశ్ నిజనిజాలు తెలుసుకోకుండా స్పందించడం పద్ధతి కాదు. నా జీవితంలో ఎప్పుడూ ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేయలేదు. హామీలు అమలు చేయాలని ప్రశ్నించడం తప్పా? అనవసర కేసుల్లో నన్ను, చిత్తూరు ఇన్చార్జ్ విజయనందరెడ్డిని ఇరికించడం సరికాదు’ అంటూ ఆయన వీడియో విడుదల చేశారు.

# సచివాలయం దగ్గర స్మార్ట్ ఎంట్రీ...

విజయవాడ, జూలై 10,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో టెక్నాలజీని మరింతగా పెంచుతున్నారు. అమరావతి సచివాలయంలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సరికొత్త విధానం తీసుకువస్తున్నారు. ఉద్యోగులు, సందర్శకులకు స్మార్ట్ కార్డులు, క్యూఆర్ కోడ్‌లు, ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్లను ప్రవేశపెడుతున్నారు. దీని ద్వారా ఎవరు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారనే వివరాలు నమోదవుతాయి. ఈ కొత్త టెక్నాలజీతో సచివాలయంలోకి అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని అరికట్టవచ్చు. ఇంతకీ ఈ టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో తెలుసా?ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి టెక్నాలజీని పాలనలో భాగం చేస్తున్నారు. రాజధాని అమరావతిలో ఉన్న సచివాలయంలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై సచివాలయానికి వచ్చే ఉద్యోగులు, సందర్శకులు, వాహనాలను స్మార్ట్ కార్డులు, క్యూఆర్ కోడ్ స్లిప్పులు, ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్ల ద్వారా అనుమతించనున్నారు.. సచివాలయం ప్రవేశ ద్వారం దగ్గర సెక్యూరిటీ రూంలో పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు. వారంలో ఈ పనులు పూర్తి చేస్తారు.. ఇకపై సచివాలయంలోకి ఎవరు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారు అనే వివరాలను నమోదవుతాయి.అమరావతి సచివాలయానికి అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు వస్తుంటారు.. అలాగే సందర్శకులు కూడా వస్తారు. ఉద్యోగులు, అధికారులు, జర్నలిస్టులు ప్రభుత్వం ఇచ్చిన ఐడీ కార్డులను చూపించి లోపలికి వెళ్ళేవారు.

ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా మ్యాగ్నెటిక్ స్ట్రిప్ ఉన్న స్మార్ట్ కార్డులను ఇస్తోంది.. ఈ స్మార్ట్ కార్డును జస్ట్ అలా స్కాన్ చేయగానే గేట్లు ఆటోమేటిక్‌గా తెరుచుకుంటాయి.. ఎవరు లోపలికి వచ్చారు, ఎవరు బయటకు వెళ్లాలో వివరాలు నమోదవుతాయి. ఇలా స్కాన్ చేసిన సమయంలో డేటా బేస్‌లోని వివరాతో గేట్లు తెరుచుకుంటాయి. ఈ మేరకు ఈ స్మార్ట్ కార్డుల వ్యవస్థ బాధ్యతను బెంగళూరుకు చెందిన 'సత్యాలజీ' అనే సంస్థకు అప్పగించారు.సచివాలయానికి వాహనాల్లో వచ్చే ఉద్యోగులకు, సిబ్బందికి ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్ ఇస్తారు. వాహనం ముందు ఈ స్టిక్కర్‌ను అతికించి.. గేటు దగ్గర ఉన్న స్కానర్ స్కాన్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.. అది స్కాన్ చేయగానే గేట్లు తెరుచుకుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఫాస్ట్‌ట్యాగ్ లాగా పనిచేస్తుంది. సచివాలయానికి వచ్చే ఉద్యోగుల వాహనాల నంబర్లను కూడా ఈ మేరకు డేటాబేస్‌లో నమోదు చేస్తారు.

ఒకవేళ ఎవరైనా సందర్శకులు అమరావతి సచివాలయానికి వస్తే క్యూఆర్ కోడ్ (ప్రతి సందర్శకుడికి ఒక విజిటింగ్ ఐడీ వస్తుంది)ను వారి ఫోన్‌కు పంపిస్తారు. పేరు, వయసు, సమయం, తేదీ, ఎందుకు వచ్చారా వివరాలు కూడా ఉంటాయి. అక్కడ సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేసిన తర్వాత ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే గేటు తెరుచుకుంటుంది.అంతేకాదు అమరావతి సచివాలయానికి వచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల వాహనాలకు ఫాస్ట్‌ట్యాగ్ లాగా ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్లు అంటిస్తారు. ఆ స్టిక్కర్లను అంటించుకున్న వాహనాలు గేటు దగ్గరకు రాగానే కెమెరాలు దానిపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లోపలికి అనుమతిస్తాయి. కారులో ఎవరు వచ్చారనేది కూడా సీసీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. దీంతో అనుమతి లేని వ్యక్తులు సచివాలయంలోకి ప్రవేశించలేరు. ఈ కొత్త విధానం వల్ల భద్రత లోపాలు ఉండవంటున్నారు అధికారులు

# టచ్ మీ నాట్ అంటున్న టాలీవుడ్




విజయవాడ, జూలై 10, ఏపీ సీఎం చంద్రబాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ ఎప్పుడు? అసలు ఆ సమావేశం ఉంటుందా? ఉండదా? స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించినా ఎందుకు సినీ ప్రముఖులు స్పందించడం లేదు? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏపీలో కూటమి అధికారంలోకి రావాలని సినీ పరిశ్రమ కోరుకుంది. అందుకు తగ్గట్టుగానే ప్రకటనలు వచ్చాయి. సినీ పరిశ్రమ పరోక్ష సహకారం అందింది. సినీ పరిశ్రమ కోరుకున్నట్టే ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది. కానీ ఇంతవరకు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవలేదు. స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించినా ఇంతవరకు భేటీ కార్యరూపం దాల్చలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన జరుగుతూ వచ్చింది.హరిహర వీరమల్లుసినిమా విడుదల ఖరారు.. దానికి ముందే థియేటర్ల బంద్ అంశం తెర పైకి రావడంతో పవన్ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. సినీ పరిశ్రమ పెద్దలు సీఎం చంద్రబాబును కలవకపోవడం పై తప్పు పట్టారు. దీంతో తెలుగు సినీ పరిశ్రమలో కదలిక వచ్చింది. కలిసేందుకు ప్రయత్నాలు జరిగాయి. సినీ పరిశ్రమ వ్యక్తులు ఎవరెవరు సీఎం చంద్రబాబును కలవాలి అన్నది ఒక జాబితా తయారు అయ్యింది. అయితే ఆ జాబితాను కుదించే ప్రయత్నం జరిగిందని ఒక విమర్శ వచ్చింది. అందుకే చాలామంది సీఎం చంద్రబాబును కలిసేందుకు ముందుకు రాలేదని తెలుస్తోంది. షూటింగ్లలో బిజీ అని కొందరు.. వ్యక్తిగత పనులు ఉన్నాయని మరికొందరు సమాచారం ఇవ్వడంతో ఈ భేటీ వాయిదా పడుతూ వస్తున్నట్లు తెలుస్తోంది.సినీ పరిశ్రమకు చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ఆదేశించిన సినీ పరిశ్రమకు చెందిన పెద్దలు కలవకపోవడం ఏమిటనే ప్రశ్న వినిపిస్తోంది. నంది అవార్డులకు సంబంధించి తెలంగాణలో సక్సెస్ గా అందించి వారు చేసి చూపించారు. కానీ ఏపీ నుంచి ఆ ప్రయత్నం జరగడం లేదు. అయితే సినీ పరిశ్రమతో లడాయి వద్దని చంద్రబాబు భావిస్తున్నారు. సినీ పరిశ్రమ పెద్దలు వచ్చినా.. రాకపోయినా ఫర్వాలేదని.. ఈ అంశాన్ని పవన్ కళ్యాణ్ కు పరిమితం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. అనవసరంగా సినీ పరిశ్రమతో పెట్టుకుని లేనిపోని ఇబ్బందులు తెచ్చుకోవడం ఏమిటనేది చంద్రబాబు ఆలోచన. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం ఈ విషయంలో సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. కొంతమంది సినీ పరిశ్రమ పెద్దలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పటికీ కొందరు వైసీపీ నేతలతో అంటగాకుతున్నారని అనుమానిస్తున్నారు. అందుకే నాడు స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు.మొన్న మధ్యన సినీ పరిశ్రమపెద్దలు సీఎం చంద్రబాబును కలుస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఆ సమయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ రాష్ట్రానికి విచ్చేశారు. అందుకే సీఎం బిజీగా ఉన్నందున తరువాత భేటీ ఉంటుందని ప్రచారం నడిచింది. అయితే నెల రోజులు గడుస్తున్నా సినీ పెద్దలు ఎవరు సీఎం చంద్రబాబును కలవకపోవడం హాట్ టాపిక్ అవుతోంది. అయితే అనవసరంగా ఏపీ ప్రభుత్వంతో సినీ పరిశ్రమకు గ్యాప్ ఏర్పడింది. దీనిని పూడ్చేందుకు ప్రయత్నాలు జరగడం లేదు. అయితే ఇప్పుడు సీఎం చంద్రబాబు మాత్రం ఈ అంశాన్ని పూర్తిగా విడిచిపెట్టడం బెటర్ అన్న నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అనవసరంగా లేనిపోని వివాదాలు కొని తెచ్చుకోవడం కంటే విడిచిపెట్టడమే మేలని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఏపీలో నాన్ లోకల్ గా మారుతున్న రాయలసీమ విద్యార్థులు

కర్నూలు, జూలై 10, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగేళ్లల్లో ఏ ఒక్క ఏడాది ఇతర రాష్ట్రాల్లో చదివినా స్థానికేతరులే అంటోంది. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలోని స్థానికేతర కోటాను ఏపీ విద్యార్థులకు కేటాయించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌కు హాజరైన తెలంగాణలో చదివిన విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి స్థానికేతర కోటాలోని 15% సీట్లను కూడా ఏపీ విద్యార్థులకే కేటాయించేలా నిర్ణయం తీసుకుంది. 'ఇంజినీరింగ్‌లో చేరేముందు గత నాలుగేళ్లలో ఏ ఒక్క సంవత్సరం వేరే రాష్ట్రంలో చదివినా వారిని స్థానికేతరులుగా పరిగణిస్తారు' అని ప్రభుత్వం తెలిపిందిఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి వరకు చదివి, తెలంగాణలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులను ఇంఖఅఖ కౌన్సిలింగ్‌లో స్థానికేతరులుగా చూపడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొత్త రిజర్వేషన్ (స్థానికేతర కోటా) విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలోని సీట్లన్నీ ఏపీ వారికే దక్కేలా జీవో జారీ చేసింది.. ఈ క్రమంలో ఈ అంశంపై అవగాహన లేని కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నిబంధన పరకారం ఇంఖఅఖ కౌన్సిలింగ్ (ఇంజినీరింగ్ సీట్ల భర్తీ) జరగనుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉస్మానియా, శ్రీవేంకటేశ్వర, ఆంధ్ర విశ్వవిద్యాలయాల రీజియన్లు ఉండేవి.. అయితే విభజన తర్వాత పదేళ్లు పూర్తికాగానే ఉస్మానియా రీజియన్‌ను తొలగించారు. కొత్త రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే కొంతమంది ఏపీకి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉద్యోగాల కోసం వేరే రాష్ట్రాల్లో ఉంటున్నారు. గతంలో వారిలో ఎవరైనా పదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే కనుక స్థానికేతర కోటా (15% సీట్ల కోసం) కోసం పోటీలో ఉండొచ్చు. కాకపోతే కొన్ని జిల్లాలకు చెందిన చాలామంది తల్లిదండ్రులు ఏపీలో ఉంటూనే పిల్లల్ని మాత్రం తెలంగాణలోని కాలేజీల్లో ఇంటర్ చదివిస్తున్నారు. అప్పుడు వీళ్లు స్థానికేతర కోటా కింద సీటు పొందాలంటే.. వారు 10 ఏళ్లుగా ఏపీలో ఉంటున్నట్లు సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది.అయితే తమ పిల్లలకు లోకల్ కోటాలో సీటు రాకపోడంపై తల్లిదండ్రలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు చెందిన వారు వారి పిల్లల్ని పొరుగున ఉన్న రాష్ట్రాల్లో చదివిస్తున్నారు. ఉదాహరణకు కర్నూలుకు చెందిన వ్యక్తి తన కూతుర్ని తెలంగాణలో ఇంటర్ చదివించారు.. ఆమెకు మంచి మార్కులు వచ్చాయి. అయితే ఇంఖఅఖలో మంచి ర్యాంకు కూడా వచ్చింది.. ఆయన కూతురికి కర్నూలు ఇంజినీరింగ్ కాలేజీలో సీటు వస్తుంది అనుకున్నారు. కానీ నాన్-లోకల్ అని చూపించడంతో ఆందోళనలో ఉన్నారు. దీంతో తమ పిల్లలు పదో తరగతి వరకు ఏపీలోనే చదివారని గుర్తు చేస్తున్నారు.. అందుకే వారినిలోకల్ కింద పరిగణించాలని కోరుతున్నారు. చాలామందికి కొత్త రూల్స్ గురించి తెలియక ఆందోళనలో ఉన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

# బ్రిక్స్ పై అగ్రరాజ్యం అక్కసు

బ్రిక్స్ దేశాలపై ఇప్పటికే ట్రంప్ కన్నెర్రచేశారు. అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలపై 10శాతం అదనపు సుంకం తప్పదంటున్నారు. అయితే ట్రంప్ ఏకపక్ష టారిఫ్‌లను వ్యతిరేకించాయి బ్రిక్స్ దేశాలు. బ్రిక్స్ ప్రకటనపై భారత్ కూడా సంతకం చేసింది. రియో డిక్లరేషన్‌పై రియాక్షయిన ట్రంప్..బ్రిక్స్ దేశాలను వదిలేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు.కొన్ని దేశాల పెడధోరణులను బ్రిక్స్ వేదికగా దునుమాడటంలో భారత్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుంది. ఈసారీ అదే సాంప్రదాయం కొనసాగింది. బ్రెజిల్ రాజధాని రియోడీ జనిరోలో జరిగిన సదస్సులో దక్షిణార్ధ గోళానికి (గ్లోబల్ సౌత్) జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడంలోనూ, ఉగ్రవాదంపై గోడమీది పిల్లివాటం ప్రదర్శిస్తున్న పలుదేశాల వైఖరిని తూర్పారబట్టడంలోనూ భారత ప్రధాని ఏమాత్రం వెనుకాడలేదు సరికదా, ఈసారి అంతర్జాతీయ సంస్థలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను సైతం కడిగి పారేశారు. రెండు అగ్రదేశాల ప్రతినిధులు.. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ గైర్హాజరైన ఈ సదస్సును ముందుకు నడిపించడంలో ఆతిథ్య దేశం బ్రెజిల్‌తో కలిసి భారత్ కీలకపాత్ర పోషించింది.భద్రతామండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వంటి అంతర్జాతీయ సంస్థలు తమను తాము సంస్కరించుకోవలసిన ఆవశ్యకతను ప్రధాని చాటిచెబుతూ, 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20వ శతాబ్దపు టైప్ రైటర్లతో నడపలేమని చురకలంటించారు.బ్రిక్స్ కూటమిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి నోరు పారేసుకున్నారు. అమెరికాను ఇబ్బంది పెట్టడానికి, డాలరును దెబ్బకొట్టడానికే బ్రిక్స్ ఏర్పాటైందని ఆయన మండిపడ్డారు. బ్రిక్స్ కూటమిలోని దేశాలపై 10శాతం సుంకాలను విధిస్తామని ట్రంప్ మరోసారి వార్నింగ్ ఇచ్చారు. 'వారు ఆటలాడటానికి ప్రయత్నిస్తే నేనూ ఆడతా. ఎవరైనా బ్రిక్స్‌లో ఉంటే వారిపై 10శాతం సుంకాలు తప్పవు. బ్రిక్స్ ఇప్పటికే చీలిపోయింది. ఒకరిద్దరు మాత్రమే బ్రిక్స్‌లో ఉన్నారు. వాస్తవానికి బ్రిక్స్‌తో పెద్ద ముప్పేమీ లేదు. కానీ వారు డాలరును ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా అనుమానం కలుగుతోంది. డాలర్ విలువను కోల్పోవడానికి సిద్ధంగా లేం. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇప్పటికీ అందని ద్రాక్షగా ఉందన్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులమందికి ఆయా సంస్థల్లో ప్రాతినిధ్యం లభించడం లేదని మండిపడ్డారు. దక్షిణార్ధ గోళానికి తగిన ప్రాముఖ్యం ఇవ్వలేని సంస్థలు సిమ్ కార్డు ఉండీ నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్లవంటివేనని ఎద్దేవా చేశారు. ఇదే సదస్సులో భాగంగా శాంతిభద్రతలపై జరిగిన సమావేశంలో ప్రధాని పహల్గాం ఉగ్రదాడిని నేరుగా ప్రస్తావిస్తూ, ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని, దానివల్ల నష్టపోయేవారినీ ఒకే గాటన కట్టకూడదని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఖండించడం ఆహ్వానించదగిన పరిణామం. రియో డీ జనీరో వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతుండగానే అగ్రరాజ్యాధినేత అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు ఇచ్చే బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం పన్నులు విధిస్తామంటూ బెదిరింపులకు దిగడం ఆయన తెంపరితనానికి అద్దం పడుతోంది. బ్రిక్స్ దేశాలపై అమెరికాకు ఏనాటినుంచో కడుపుమంట ఉంది. సుమారు పాతికేళ్ల క్రితం బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో 'బ్రిక్'గా ఏర్పడిన ఈ కూటమి ఇంతై, వటుడింతై అన్న రీతిలో అంతకంతకూ విస్తరిస్తోంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో 'బ్రిక్స్'గా పేరుమార్చుకున్న ఈ కూటమి ఇటీవలే ఈజిప్టు, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకూ చోటు కల్పించింది. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని గమనించిన మరో 20కి పైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి.బ్రిక్స్‌ను పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెరదించేందుకు ఏర్పడిన కూటమిగా అమెరికా, ఇతర ఐరోపా దేశాలూ భావిస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో చైనా, భారత్ ప్రాబల్యం పెరగడాన్ని అగ్రరాజ్యం జీర్ణించుకోలేకపోతోంది. డాలర్ పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న బ్రిక్స్ దేశాల అభిమతాన్ని తప్పుపడుతోంది. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామంటూ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు ఈ కోణంలోంచి అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 46 శాతానికి బ్రిక్స్ దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం వాటాను, చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటాను కలిగి ఉన్న బ్రిక్స్ కూటమిపై పాశ్చాత్య దేశాలు ఎంతోకాలంగా తృణీకార ధోరణి కనబరుస్తున్నాయి. జి7 దేశాలు అమెరికాకు సానుకూలంగా ఉంటే, బ్రిక్స్ మాత్రం ఎటువైపూ ఒరగకుండా, తనదైన రీతిలో స్వతంత్ర ప్రతిపత్తితో ముందుకు సాగుతుండటం అగ్రరాజ్యానికి సైతం మింగుడుపడటం లేదు.బ్రిక్స్ కూటమిలో ఉన్నంతమాత్రాన అమెరికాకు తాను వ్యతిరేకం కాదని తెలియజెప్పేందుకు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కలిసి భారత్ క్వాడ్ కూటమిగా ఏర్పడిందన్నది గమనార్హం. బ్రిక్స్ కూటమి పాశ్చాత్య దేశాలకు అసూయ పుట్టించేదిగా ఉన్నా, ఈ కూటమి మేడిపండును తలపిస్తోందన్న సంగతిని విస్మరించకూడదు. కూటమిలోని సభ్యత్వ దేశాల మధ్య ఎన్నో రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనా భారత్ మధ్య నెలకొని ఉన్న సరిహద్దు వివాదాల వంటివి కూటమి ఐక్యతకు తూట్లు పొడుస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకుని, ఆర్థిక, వ్యాపార బంధాలను బలపరచుకుంటే వర్ధమాన దేశాలకు చేయూతనిచ్చేందుకు ఆస్కారం కలుగుతుంది.

# ఆ చిన్నారి వీడియో వైరల్

జైపూర్, జూలై 10, (న్యూస్ పల్స్) రాజస్థాన్‌లోని సీకార్ జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆమె నేతాజీ మీరు ఎంజాయ్ చేయండి? మేమూ మీతోనే ఉన్నాం అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. బ్యాగ్ పట్టుకొని నీటిలో నడుస్తూ.. తన గ్రామ అభివృద్ధిపై అసహనం వ్యక్తం చేసింది. చెత్త రహదారులు, తాగునీటి కష్టాలు, విద్యుత్ అంతరాయం, పాఠశాలల్లో లోపాలు వంటి పలు కీలక సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించింది.రాజస్థాన్‌లోని సికార్ జిల్లా లక్ష్మణ్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గడోడా గ్రామంలో వర్షం తర్వాత నీరు నిలిచిపోవడంతో గ్రామస్తుల పరిస్థితి అస్తవ్యస్థంగా మారింది. ఈ సమస్యను హైలైట్ చేసే వీడియో సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతోంది. దీనిలో గ్రామంలోని పాఠశాల విద్యార్థిని శివాని వరద నీటిలో వెళ్తూ స్థానిక నాయకులపై విమర్శలు గుప్పించింది.ఈ గ్రామం రాజస్థాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌గఢ్ నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గోవింద్ సింగ్ దోతసార నియోజకవర్గంలో ఉంది. వీడియోలో శివాని గ్రామం దయనీయ పరిస్థితిని వివరించింది. నాయకుల అభివృద్ధి వాగ్దానాలు, తప్పుడు వాదనలను బహిర్గతం చేసింది.శివాని తన వీడియోలో గ్రామం దయనీయ పరిస్థితిని వివరిస్తూ, ఇది మాకు వాగ్దానం చేసిన అభివృద్ధి అని చెప్పింది. కొద్దిపాటి వర్షానికే మా గ్రామం నదిగా మారుతుందంటూ నాయకుల నిర్లక్ష్యంపై శివాని వ్యంగ్య స్వరంలో ప్రశ్నలు లేవనెత్తింది.

# మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఓఊ17ను కూల్చింది రష్యానే

## యూరప్‌లోని అత్యున్నత మానవ హక్కుల కోర్టు తాజాగా సంచలన తీర్పు

న్యూ డిల్లీ జూలై 10 ;యూరప్‌లోని అత్యున్నత మానవ హక్కుల కోర్టు తాజాగా సంచలన తీర్పు వెలువరించింది. మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఓఊ17ను కూల్చింది రష్యా నే అని పేర్కొంది. అంతేకాదు ఉక్రెయిన్‌లో దశాబ్ద కాలంగా మాస్కో దురాగతాలకు పాల్పడిందని ఆరోపిస్తూ కీవ్, నెదర్లాండ్స్ దాఖలు చేసిన మరో మూడు కేసుల్లో యూరోపియన్ మానవ హక్కుల కోర్టు రష్యాకు వ్యతిరేకంగా తీర్పులు వెలువరించింది.2014, జులై 17న ఆమ్‌స్టర్‌డామ్ నుంచి కౌలాలంపూర్ వెళ్తున్న మలేషియా ఎయిర్‌లైన్స్ ఓఊ17ను ఉక్రెయిన్ భూభాగం పైనుంచి రష్యా క్షిపణిని వినియోగించి మాస్కో అనుకూల తిరుగుబాటుదారులు కూల్చేసిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 283 మంది ప్రయాణికులు, 15 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు రష్యా నిర్మిత బక్ క్షిపణితో ఈ దాడి జరిగిందని తేల్చింది. 'ఉద్దేశపూర్వకంగానే విమానంపై దాడి చేశారని, బహుశా అది సైనిక విమానంగా భావించి ఉండొచ్చని ఆధారాలు సూచిస్తున్నాయి' అని స్ట్రాస్‌బర్గ్ కోర్టు తెలిపింది. ఈ ఘటనపై తన ప్రమేయాన్ని రష్యా నిరాకరించడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని కోర్టు పేర్కొంది. ఈ విషయాన్ని మాస్కో సరిగ్గా దర్యాప్తు చేయడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది.అంతేకాదు, ఉక్రెయిన్‌లో రష్యా సైన్యం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. వేలాది మంది పౌరుల మరణానికి కారణమవడమే కాకుండా, ఉక్రెయిన్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు అత్యాచారాన్ని ఒక యుద్ధ ఆయుధంగా వాడుకుందని ఆక్షేపించింది. హింస, పౌర మౌలిక సదుపాయాల ధ్వంసం, ఉక్రేనియన్ పిల్లలను అపహరించడం వంటి నేరాలకు పాల్పడిందని కోర్టు నిర్ధరించింది. 'రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లో అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించాయి. వేలాది మంది పౌరులను చంపి గాయపరిచాయి. భయాందోళనలను సృష్టించాయి' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఇక కోర్టు తీర్పుపై రష్యా తీవ్రంగా స్పందించింది. ఈ తీర్పును తాము పాటించబోమని, దానికి ఎలాంటి విలువ లేదని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ కొట్టిపారేశారు. మరోవైపు, ఉక్రెయిన్ ఈ తీర్పును చారిత్రక, అపూర్వ విజయంగా అభివర్ణించింది.

# పెరిగిన ఏనుగుల సంచారం

## అన్నమయ్య కాలిబాటకు బ్రేక్

తిరుపతి ఏనుగుల బెడద తీవ్రం కావడంతో అన్నమయ్య కాలిబాట కు బ్రేక్ పడింది. శివరాత్రి సందర్భంగా గుండాల కొన వద్ద ముగ్గురు భక్తులను ఏనుగులు తొక్కి చంపిన ఘటనతో అధికారులు ముందు జాగ్రత చర్యలు తీసుకున్నారు. కడప జిల్లా కమలాపురం నుంచి 1000 మంది గోవింద భక్తులు పాదయాత్రగా 6 వ తేదీ న ప్రారంభించి గురువారం ఉదయం కుక్కలదొడ్డి వద్ద రాగా ఫారెస్ట్, పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. తిరుమల వెళ్ళాలంటే అలిపిరి మార్గము ద్వారా వెళ్ళాలని సూచించారు.

# కాలుష్యంతో 'అమ్మ' పోరాటం

అంతర్జాతీయ ఆధిపత్యం కోసం మానవ వినాశకర బాంబులతో యుద్ధాలకు పాల్పడుతున్నారు.ఈ విపరీత ధోరణితో మానవుడు సృష్టించలేని సహజ సంపదలను ధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు గర్భిణులపై తీవ్ర దుష్ప్రభావాలు చూపే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. గత ఐదేళ్లలో భూ ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయిలో పెరుగుదల చోటుచేసుకుంటున్నట్లు "క్లైమెట్ సెంట్రల్" తాజా అధ్యయనంలో వెల్లడైంది. దీనివల్ల మాతాశిశు ఆరోగ్యానికి సమస్యలు ఎదురవుతాయని సంస్థ స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 90శాతం దేశాల్లోని 63 శాతం నగరాల్లో పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయి. భారత్‌లోనూ ఈవాతావరణం ఉందని "క్లైమెట్ సెంట్రల్" తన అధ్యయన పత్రంలో హెచ్చరించింది. గత ఐదేళ్లలో అధిక ఉష్ణోగ్రతల నమోదు అనూహ్యంగా పెరుగుతుంది. ఏప్రిల్, మే నెలలో 37-45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయి. కొన్నిసార్లు 49 డిగ్రీల వరకు కూడా నమోదవుతాయి. సగటున 30 రోజులు ఈ తరహా ఎండలుంటాయి. తాజా అధ్యయనంలో 37 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు ఎండా కాలంలోనే కాకుండా ఇతర సీజన్‌లోనూ ఉన్నట్టు వెల్లడైంది. 2020-24 వరకు ఐదేళ్లపాటు 247 దేశాల్లో, 940 నగరాల్లో ఈ సంస్థ రోజు వారి ఉష్ణోగ్రతలను విశ్లేషించింది. 2020కి ఐదేండ్ల ముందు వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల నమోదు, గర్భిణుల ఆరోగ్యం, ముందస్తు జననాలు తదితర అంశాలను కూడా పరిశీలించింది. వాతావరణంలోని మార్పుల వల్ల గర్భిణులకు ముప్పు దాదాపు రెట్టింపయినట్టు పరిశోధనలో గుర్తించింది. ఇలా క్రమంగా భూ వాతావరణం వేడెక్కడం, ఏడాది పొడవునా ఉక్కపోత వాతావరణం ఉంటుంది. మరోవైపు అకాల వర్షాలు, చలికాలంలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి.వాతావరణంలో ఇంతలా మార్పులకు ప్రధాన కారణం పొల్యూషన్,పెస్టిసైడ్స్, ప్లాస్టిక్స్-పీపీపీగా నిర్ధారించింది. వాహనాలు, పరిశ్రమల ద్వారా వెలువడుతున్న హానికర ఉద్గారాలు భూతాపాన్ని పెంచేస్తున్నాయి.భూమి,వాయు, జల కాలుష్యాలు, అడ్డగోలుగా అడవుల నరికేయడంలాంటి మానవ చర్యల వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతున్నాయి. 78 దేశాల్లో 2020 నుంచి 2024 సంవత్సరాల్లో గర్భిణులకు ముప్పును పెంచే ఉష్ణోగ్రతలు నమోదయ్యే రోజుల సంఖ్య దాదాపు 30 అదనంగా పెరగడం ఆందోళన కలిగించే అంశం. బొగ్గు, చమురు, గ్యాస్ తదితర శిలాజ ఇంధనాలను అధికంగా వినియోగించడం ద్వారా ఏర్పడిన వాతావరణ కాలుష్యం. గర్భిణులపై ప్రమాదకర ప్రభావాన్ని చూపుతోంది. మన దేశంలోనూ అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై తీవ్రంగానే ఉంది. పనాజీ(గోవా)లో 39 రోజులు, తిరువనంతపురంలో 36, సిక్కింలో 32, ముంబాయి లో 26 చెన్నరు, బెంగళూరు, పూణే నగరాల్లో అదనంగా ఏడు రోజులు గర్భిణులు అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్నీ కూడా గత పదేండ్లలోనే చోటు చేసుకున్నాయి.

ముప్పును తగ్గించడం ఎలా అంటే, అడవులను ఇష్టానుసారంగా నరికివేయకుండా, సంరక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామాలు, పట్టణాల్లోనూ చిన్నపాటి వనాలను పెంచాలి. కార్బన ఉద్గారాలను తగ్గించాలి.గాలి, నీటి కాలుష్యం అరికట్టాలి. కాలుష్య రహిత పరిశ్రమలను, వాహనాలను ప్రోత్సహించాలి.ఇంతగా పొల్యూషన్ పెరుగుతున్న పరిస్థితిలో గర్భిణీ దశ నుంచి ప్రసవం వరకూ..సాధారణం కంటే ఒక్క డిగ్రీ ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైన ఆ ప్రభావం మనపై కచ్చితంగా పడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గర్భిణులపై అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా దుష్ప్రభావం ఉంటుంది. గర్భిణిగా ఉన్నప్పుడే కాదు, ప్రసవం తర్వాత కూడా డిహైడ్రేషన్, కండ రాలు పట్టేయడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ ప్రభావం కడుపులో పెరుగుతున్న శిశువుపై కూడా ఉంటుంది. ముందస్తు జననాలకు కారణం అవుతుంది. వాయు కాలుష్యంలోని కార్బన్ డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్,సల్ఫర్ డయాక్సైడ్ తదితర ప్రమాదకరమైన వాయువులే కాకుండా పది మైక్రో మీటర్ కంటే తక్కువ పరిమాణం ఉన్న ధూళికణాలు వంటివి కూడా గర్భిణులకు సమస్యలు కలగజేస్తాయి.అధిక రక్తపోటు, మధుమేహం ఆసుపత్రుల్లో చేరాల్సి రావడం, తొలి మూడు నెలల్లోనే గర్భస్రావం, తల్లికి తీవ్ర అనారోగ్యం, తల్లి మరణం మృత శిశువు లేదా ముందస్తు జననం తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టడం వంటి సమస్యలు ఎదురవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మానవజాతి సృష్టికర్తలైన గర్భిణుల ఆరోగ్యం బాగుంటేనే భావితరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల పాలకులు సమస్యల మూ లాల్లోకి వెళ్లి పరిష్కారం కోసం తక్షణం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఆరోగ్య భారతం నిర్మితమవుతుంది.

## నేను ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటాను

**రాజీనామా చేయమని కాంగ్రెస్ హైకమాండ్ నన్ను ఆదేశించలేదు**

**శివకుమార్‌కు దారి ఇవ్వాలంటూ కాంగ్రెస్ హైకమాండ్ కోరిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు**

**ఇప్పటికే స్పష్టత ఇచ్చాను.. సీఎం సిద్ధరామయ్య**

బెంగళూర్ జూలై 10- 'నేను ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటాను. రాజీనామా చేయమని కాంగ్రెస్ హైకమాండ్ నన్ను ఆదేశించలేదు. నేను సీఎంగా దిగిపోయి డీకే శివకుమార్‌కు దారి ఇవ్వాలంటూ కాంగ్రెస్ హైకమాండ్ కోరిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఈ విషయంపై నేను ఇప్పటికే స్పష్టత ఇచ్చాను. జులై 2న ప్రకటన కూడా చేశాను. ఆ రోజు డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. డీకే శివకుమార్ సీఎం కావాలని ఆశపడుతున్నారు. అందులో తప్పు లేదు. అయితే ప్రస్తుతానికి కుర్చీ ఖాళీగా లేదు అంటూ చెప్పుకొచ్చారు.ముఖ్యమంత్రి పీఠంపై డీకే శివకుమార్ సీఎం సిద్ధరామయ్య ఇద్దరూ చెరో రెండున్నరేళ్లు ఉంటారంటూ జరుగుతున్న ప్రచారంపై కూడా సిద్ధరామయ్య స్పందించారు. 'రెండున్నర సంవత్సరాలు అంటూ ఎప్పుడూ నిర్ణయించలేదు. అది సరైంది కూడా కాదు. ఏ నిర్ణయం తీసుకున్నా దానికి మేము కట్టుబడి ఉండాలని హైకమాండ్ చెప్పింది. మాది హైకమాండ్ పార్టీ అని మల్లికార్జున ఖర్గే కూడా ఇప్పటికే స్పష్టంగా చెప్పారు. వారు ఏం చెప్పినా మేం దాన్ని అనుసరించాలి. నేనూ అదే చేస్తున్నా. డీకే శివకుమార్ కూడా దాన్నే అనుసరిస్తారు' అంటూ సిద్ధరామయ్య చెప్పుకొచ్చారు.కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై ప్రతిష్టంభణ కొనసాగుతోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పు ఉండదని, తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని స్వయంగా సీఎం సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ దీనిపై చర్చ మాత్రం ఆగడం లేదు. పలువురు ఎమ్మెల్యేలు బహిరంగంగానే సీఎం మార్పును కోరుకుంటూ కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు డీకే శివకుమార్‌కే ఉందంటూ ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత ఒకరు మీడియా ముందుకొచ్చి చెబుతుండటంతో కర్ణాటక రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

# పేదరిక నిర్మూలన కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



సి.బెళగల్ పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం సి.బెళగల్ మండలం మారం దొడ్డి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ నంబర్ 187, 188లో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మారందొడ్డి గ్రామంలో ఎస్సీ కాలనిలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని కోరారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను అతి త్వరలో తీరుస్తామంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మల కోసం రాష్ట్రప్రభుత్వం పి ఫోర్ సర్వేను చేపట్టిందని, ఈ సర్వే ద్వారా దారిద్ర రేఖకు దిగ ఉన్న ప్రజలను ఉన్నత కుటుంబంలోని వ్యక్తులు తోడ్పాటు నుంచి పేదరిక నిర్మూలనకు చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని 223 మంది పిల్లలకు గాను219 మంది పిల్లలకు తల్లికి వందనం జమ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్రానికి అధిక సంఖ్యలో పెట్టుబడులు చేస్తున్నారని తద్వారా నిరుద్యోగ నిర్మూలన చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయమండగిరి చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, తెలుగుదేశం నాయకులు పోలకల్ అమర్నాథ్, జక్రియ్య భాష, పెద్ద సోమప్ప, పాండు, పౌలయ్య, సుందరమయ్య, బాబు రాజు,చిన్న రాముడు, విక్రమార్కుడు, కురువ రంగన్న, దొమ్మల రంగన్న, పరమేష్, బోయ మున్నెప్ప, బూత్ కమిటీ మెంబర్లు కళావతి, పద్మావతి, సుంకప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీ స్థాయిలో కాకినాడకు పరిశ్రమలు

కాకినాడ పరిసర ప్రాంతంలో మరెన్నో పరిశ్రమలు వస్తున్నాయని శ్రీ సిటీ తరహాలో మరింత అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఖఎఔ మాధవ్ అన్నారు.... గురుపౌర్ణమి సందర్భంగా కాకినాడ నగరంలో ఉన్న పలువురిని పెద్దలను కలిశారు.ఈసందర్భంగా బీజేపీ సీనియర్ నేత పైడా బావన ప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ.. గురు పౌర్ణమి సందర్భంగా పెద్దలను గౌరవించుకునేలా రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రం పిలుపుపై కార్యక్రమాలను చేపట్టామన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో నిధులను మంజూరు చేసి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ఎనలేని సహాయం అందిస్తోందని తెలిపారు..రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుకు 13 వేల కోట్లు, అమరావతికి 15 వేల కోట్లు విశాఖ ఉక్కు కర్మాగారానికి 11440 కోట్ల ప్యాకేజీ అందించామని అలాగే విశాఖ బి కాకినాడ కారిడార్, విశాఖబి చెన్నై కారిడార్, సాగరమాల వంటి ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్లో చేపడుతున్నామని ఈసందర్భంగా తెలియజేశారు...

# మున్సిపాలిటీల్లో హోర్డింగ్ల ఏర్పాటులో ద్వంద్వ నిబంధనలు

**×హోర్డింగ్ల ఏర్పాటుపై వివరణ ఇవ్వండి**

**×రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

**×తదుపరి విచారణ ఆగస్టు 6కు వాయిదా**

హైదరాబాద్ జూలై 10 : రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో హోర్డింగ్ల ఏర్పాటులో ద్వంద్వ నిబంధనలు పాటిస్తున్నారన్న ఆరోపణలపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఎంఏ యూడీ ముఖ్య కార్యదర్శి, మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్, అసి స్టెంట్ కమిషనర్ (ప్రకటనలు) తదితరులకు నోటీసులు జారీ చేసింది.. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీహెచ్ఎంసీ పరిధిలో 15 అడుగుల కంటే ఎత్తున్న అన్ని ఎస్ఈడీ హోర్డింగ్లను తొల గించాలని ప్రభుత్వం జీవో 68 జారీ చేసింది. తొల గింపు చర్యలను నిలిపివేయాలని కోరుతూ 2024, జనవరి 25 నుంచి 2025, జూన్ 26 వరకు 19సార్లు వినతిపత్రాలు సమర్పించినా అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదంటూ తెలంగాణ ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సహా 53 ప్రకటన సంస్థలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. కొన్ని ప్రకటన సంస్థలకు ఇచ్చిన సడలింపును తమకు అమలు చేసేలా అధికారులను ఆదేశిం చాలని కోరారు. ఈ పిటిషన్ జస్టిస్ బి. విజయ్సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ. 'ఎంపిక చేసిన కంపెనీలకు సడలింపు ఇవ్వడం చట్ట బద్ధంగా అన్యాయం. పిటిషనర్ అసోసియేషన్, దాని సభ్యులు మున్సిపల్, రాష్ట్ర చట్టాలను కచ్చితంగా పాటిస్తున్నారు. జీహెచ్ఎంసీ, పట్టణ స్థానిక సంస్థలకు ప్రకటన రుసుములలో ఏటా కోట్లాది రూపాయలను చెల్లిస్తోంది. రాష్ట్రంలో లక్ష మందికి పైగా వ్యక్తులకు ఉపాధి కల్పిస్తోంది. వీరిలో కొందరికి ఒకలా.. మరికొందరికి మరోలా నిబంధనలు వర్తింపజేయడం సరికాదు. పిటిషనర్ అసోసియేషన్ ఇచ్చిన వినతిపత్రాలపై నిర్ణయం తీసుకునేలా అధికారులను ఆదేశించాలి. 15 అడు గుల కంటే ఎక్కువ ఎత్తులో హోర్డింగ్ల ఏర్పాటుకు అనధికారిక ప్రతివాదులకు ఇచ్చిన సడలింపులను పిటిషనర్లకు వర్తింపజేయాలి' అని కోరారు. వాద నలు విన్న న్యాయమూర్తి.. తదుపరి విచారణ ఆగస్టు 6కు వాయిదా వేస్తూ ఆలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది విచారణ వాయిదా వేశారు

# హైదరాబాద్‌లో కల్తీ కల్లుకు ఐదుగురి బలి ! మరో 31 మందికి అస్వస్థత ,నిమ్స్‌లో చికిత్స



హైదరాబాద్ ఏడుగురు నిందితుల అరెస్ట్ బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి జూపల్లికల్లులో రసాయనాల కల్తీయే కారణమని అనుమానంహైదరాబాద్‌లో కల్తీ కల్లు తీవ్ర విషాదాన్ని నింపింది. కల్తీ చేసిన కల్లు తాగి ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, మరో 31 మంది తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. నగరంలోని ఇంద్రానగర్, భాగ్యనగర్ ప్రాంతాల్లోని కల్లు దుకాణాల్లో ఈ నెల 5, 6 తేదీల్లో కల్లు తాగిన పలువురు అస్వస్థతకు గురయ్యారు.వాంతులు, విరేచనాలు,తీవ్రమైన కడుపునొప్పితో బాధపడ్డారు.పరిస్థితి విషమించడంతో వారిని నగరంలోని వివిధ ఆసుపత్రులకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం బాధితులందరినీ నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో చాకలి బొజ్జయ్య, స్వరూప, సీతారాం, మౌనిక,మెట్ల నారాయణ,ఉన్నారు.ఈ ఘటనపై పోలీసులు,ఆబ్కారీ శాఖ అధికారులు వేగంగా స్పంచారు.

## సమాజంలో గురువు పాత్ర అత్యంత విశిష్టమైంది.మార్గమే గురువు... గురువే మార్గం.గురుపౌర్ణమి శుభాకాంక్షలు.



వనపర్తి. గురుపౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన పాఠశాల గురువు ×నాగులపల్లి.సీతారామారావు ని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో కలసి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి పాదనమస్కారం చేసి గురుఅశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విద్యాబుద్ధులు,సంస్కారాన్ని,ఉన్నతవిలువలతో కూడిన జీవిత పాఠాలు నేర్పించి సమాజానికి మార్గదర్శకంగా నిలిపేది గురువులు అని కొనియాడారు

# తోతాపురి రైతులవి తరగని కష్టాలు

## కనీస ధర అందించడంలో కూటమి ప్రభుత్వానిది వైఫల్యం

## మాటలు కాదు రైతులకు శాశ్వత పరిష్కారం చూపండి

## నువ్వు కొట్టినట్లు చెయ్యి - నేను ఏడ్చినట్లు చేస్తా..

## ఇదే కూటమి వైకాపా మధ్య యవ్వారం

విజయవాడ తోతాపురి రైతులవి తరగని కష్టాలు. ధరల పతనంతో రైతుకు తోతాపురి చేదు అయింది. - ఆరుగాలం కష్టించి పండించిన పంటకు ధర లేక రైతు విలవిలలాడుతుంటే, - కనీసం పట్టించుకునే పాపాన పోలేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు.

మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందింది. 16 రూపాయలు ధర కడితే తప్పా కోలుకోలేమని రైతులు చెప్తుంటే, 4 రూపాయల కన్నా ఎక్కువ కొనడం లేదని మొత్తుకుంటుంటే, 12 రూపాయలు అందించి న్యాయం చేశామని అబద్ధాలు చెప్పడం సరికాదని అన్నారు..

కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. తక్షణం తోతాపురి రైతుల కష్టాలపై ఉన్నత స్థాయి కమిటీ వేయండి. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టండి. నువ్వు కొట్టినట్లు చెయ్యి, నేను ఏడ్చినట్లు చేస్తా.. ఇదే కూటమి ? వైకాపా మధ్య నడుస్తున్న యవ్వారం. పైకి 500 మందితో అనుమతి ఇస్తారు..10 వేల మందితో వచ్చినా సహకరిస్తారు. పరామర్శల పేరుతో దగ్గరుండి బలప్రదర్శనలు చేయిస్తారు. కళ్ల ముందే జన సమీకరణ జరుగుతున్నా ప్రేక్షక పాత్ర పోషిస్తారని అన్నారు.

కూటమి వారి ప్రొడక్షన్ లో, పోలీసు శాఖ సెట్టింగ్ లో, బంగారుపాళ్యం వైకాపా మామిడికాయ సినిమాను రక్తి కట్టించారు. - కూటమి సారథ్యంలో రైతుల పేరుతో జఅఖ అధ్యక్షులు జగన్ గారు నానా యాగీ చేశారు. ఎందుకంటే జగన్ గారు మోడీ గారికి దత్తపుత్రుడు కాబట్టి. - మోడీ గారితో జగన్ గారిది అక్రమ పొత్తు కాబట్టి. మోడీ గారి మద్దతుతో జగన్ గారు ఏది చేసినా రాష్ట్రంలో చెల్లుబాటు అవుతుంది కాబట్టి. తలకాయల మీద కార్లు పోనిచ్చినా, మామిడి కాయలు తొక్కుంటూ వెళ్ళినా, రప్పా రప్పా నరుకుతామని బహిరంగంగా హెచ్చరించినా చీమంత చర్య కూడా ఉండదు. ఇది డబ్బుతో కూడిన బలప్రదర్శన తప్ప జగన్ గారిది రైతుల కోసం చేసే పోరాటం కానే కాదని అన్నారు.

# ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో శుభాన్షు శుక్లా పరిశోధనల్లో ఫుల్ బిజీ

## అంతరిక్షంలో శుభాన్షు రైతు అవతారమెత్తిన శుభాన్షు శుక్లా

## మెంతి పెసర విత్తనాలు వేసి పెంచుతున్న వైనం

న్యూ డిల్లీ జూలై 10 ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ కు వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పరిశోధనల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. తాజాగా అంతరిక్షంలో శుభాన్షు రైతు అవతారమెత్తారు మెంతి పెసర విత్తనాలు వేసి పెంచుతున్నారు. చిన్నపాటి గాజు పాత్రల్లో వాటిని పెంచుతున్నారు.జీరో గ్రావిటీ వాతావరణంలో ఈ మొక్కల పెరుగుదల ఎలా ఉంటుందోనన్న దానిపై ఆయన అధ్యయనం చేస్తున్నారు. ఐఎస్ఎస్‌లోని ప్రత్యేక స్టోరేజీ ఫ్రీజర్‌లో వాటిని ఉంచి అవి మొలకెత్తే విధానాన్ని ఫొటోలు తీశారు. ఈ పరిశోధనలో ధార్వాడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రవికుమార్ హోసమణి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సుధీర్ సిద్దపురెడ్డి అనే ఇద్దరు శాస్త్రవేత్తలు శుక్లాకు సహకరిస్తున్నారు. యాత్ర ముగించుకుని భూమికి తిరిగి వచ్చాక.. ఈ మొలకల్లోని జన్యు మార్పులు, పోషక విలువలను విశ్లేషించనున్నట్లు యాక్సియం స్పేస్ సంస్థ తెలియజేసింది. వ్యవసాయ ప్రయోగాలతో పాటు శుభాన్షు శుక్లా మరిన్ని కీలక పరిశోధనలు కూడా చేస్తున్నారు.

శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహం..!

అంతరిక్షంలో జరుగుతున్న శాస్త్రీయ ప్రయోగాలపై శుభాన్షు ఉత్సాహంతో ఉన్నారు. భారతదేశం చేపడుతున్న ప్రయోగాలపై ఆయన ప్రత్యేక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆక్సియం స్పేస్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ లూసీ లోవ్ బుధవారం ఆక్సియం-4 మిషన్‌లోని సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు. తాను చాలా బిజీగా ఉన్నానని చెప్పారు. తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నామని.. అంతరిక్ష కేంద్రంలో చాలా ప్రయోగాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను చాలా ఉత్సాహంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థల ఇస్రో సహకారంతో పనిచేస్తోందని.. ఈ విషయంలో తాను చాలా గర్వపడుతున్నానన్నారు.

# దేవుడి ప్రతి రూపమే గురువునామ జపం ద్వారానే దేవుడి అనుగ్రహం

## శ్రీ శ్రీ శ్రీ సద్దురు స్వామిసమర్ధ మహారాజ్ అభిభాషణ

## దుబ్బాక ఆశ్రమంలో స్వామి దర్శనం చేసుకున్న జగిత్యాల భక్తులు

జగిత్యాల, దేవుడి ప్రతిరూపమే గురువని,గురువుకు సేవ చేస్తే చాలని ఆయన అన్ని చూసుకుంటాడని శ్రీ శ్రీ శ్రీ సద్గురు స్వామిసమర్థ మహారాజ్ అన్నారు.గురుపౌర్ణమినీ పురస్కరించుకొని సిద్ధిపేట జిల్లాలోని సద్గురు స్వామి సమర్థ మహారాజ్ ఆశ్రమానికి జగిత్యాలకు చెందిన నీలం దశరథ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం మహిళలు, భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.ఈ సందర్బంగా సద్గురు స్వామిసమర్థ మహారాజ్ భక్తులనుద్దేశించి అభిభాషణ చేస్తూ..గురువు వద్ద సద్గుణంతో ఉంటూ గురువు మాటను పాటిస్తూ ఉంటే ఆయన జ్యానాన్ని ప్రసాదిస్తాడని,అందుకుగురువు చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు.గురువు అంటే ఒక పర్వతం, ఒక గుడి లాంటివారని,గురువు దగ్గర అహం ప్రదర్శించకుండా ఉంటేశిష్యులను గురువు ఎప్పుడు పర్యవేక్షిస్తుంటాడని స్పష్టం చేశారు.గురువు,శిష్యులు బంధం జన్మ జన్మల అనుబంధమనిచెబుతూగురువుపై నమ్మకంతో ఉంటే మనకు ఏది కావాలో, సమయం వచ్చినప్పుడు గురువు అడగకుండానే ఇస్తారని సద్గురు స్వామిసమర్థ మహారాజ్ పేర్కొన్నారు.తల్లి,తండ్రి, గురువు, ధైవాన్ని పూజించండని, నామ జపం ద్వారానే దేవుడీ అనుగ్రహం దొరుకుతుందన్నారు.గురువుకు సంబంధించిన పారాయణం చేస్తే ఆయనే మనకు అన్ని ప్రసాద్దిస్తాడని చెప్పారు.ప్రాపనీచిక స్థితి నుండి ఆధ్యాత్మిక స్థితికి మార్చడమే మనం నమ్మిన దేవుడు ఇచ్చే గొప్ప వరమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ సమాజహితం కోసం పనిచేయాలని సూచించారు.రాష్ట్రనీ నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆశ్రమానికి మహిళలు భక్తులు తరలిరాగా క్యూ పద్ధతిలో స్వామివారిని దర్శించుకుని తమ సమస్యలు చెప్పుకుని ఉపశమనం పొందారు.స్వామిని దర్శించుకున్న వారిలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, శోభా, నాగరాజు, వంగల కిషన్, ధనుంజయ్, చక్రపాణి,బట్టు రాజు, సభిత, రాణి, వీణ, లహరీ, లావణ్య, దివ్య,తదితరులున్నారు.

# పొలం బాటలో రైతుల చెంతకు విద్యుత్ యంత్రాంగం

మెట్ పల్లి, జూలై 10 రైతులు నాట్లు వేసే ప్రస్తుత ముమ్మర దశలో పొలం బాటలో విద్యుత్ అధికారులు, సిబ్బంది రైతుల పంట పొలాల్లోనే కలిసి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గురువారం గుండంపల్లి గ్రామాన్ని మెట్ పల్లి ఎన్పీడీసీఎల్ డీఇ మధుసూదన్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో డీఇ మధుసూదన్ మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ లపై ఫ్యూజ్ లు పోయినపుడు సంబంధిత సిబ్బందికి రైతులు సమాచారం అందిస్తే సరిచేస్తారని, కానీ తమకు తాముగా వేసుకొనే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడవద్దని హితవు పలికారు. ట్రాన్స్ఫార్మర్లు ఓవర్ లోడ్ అయితే అదనపు ట్రాన్స్ఫార్మర్లు అందిస్తామని, వదులుగా యుండి వేలాడే తీగల మధ్య అంతర స్తంభాలు వేస్తామని, కొత్త కనెక్షన్లు సత్వరంగా జారీ చేస్తామని తెలిపారు. మోటారు కు ఐరన్ బాక్స్ స్థానంలో ఫైబర్ బాక్స్ అమర్చుకోవాలని, వన్యప్రాణుల నుండి పంటల రక్షణకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని, ఇళ్లల్లో బట్టలు ఆరవేసుకునేందుకు జీఐ వైరు ఉపయోగించరాదని సూచించారు. జగిత్యాల జిల్లాలో విద్యుత్ ప్రమాదాలను రాబోయే నెలరోజుల్లో జీరో స్థాయికి తగ్గించడానికి ప్రతీ అధికారి, సిబ్బంది నిబద్ధతతో కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఇంచార్జి ఏడీఈ మనోహర్, రాఘవపేట ఏఈ సంతోష్, రైతు నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాజేందర్ సిబ్బంది సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి

## తల్లికి వందనం పథకం కింద నలుగురు విద్యార్థులకు అందిన సాయం

## విద్యార్థులు, వారి తల్లితో మంత్రి లోకేష్ ముఖాముఖి

## విద్యార్థుల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటానని హామీ



కొత్తచెరువు: విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పి.మాధవి, ఆమె నలుగురు పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త చెరువు బీసీ కాలనీకి చెందిన పి.మాధవికి ఎనిమిదో తరగతి చదివే బాలు, ఏడో తరగతి చదివే నరసమ్మ, ఐదో తరగతి చదివే బేబీ, మూడో తరగతి చదివే సన అనే నలుగురు పిల్లలు ఉన్నారు. మాధవి నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందింది. దీంతో పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు పాఠశాలకు చేరుకున్న మంత్రి లోకేష్ ముందగా తల్లి మాధవి, నలుగురు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. యూనిఫాం, మధ్యాహ్న భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తల్లి మాధవి మాట్లాడుతూ.. తమకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందిందని, ఆ నగదును పిల్లల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పిల్లల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని చెప్పారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగుందని ఈ సందర్భంగా విద్యార్థులు చెప్పారు. మధాహ్న భోజనంలో సన్నబియ్యం అందిస్తున్నామని, పుస్తకాల బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ విధానం తీసుకువచ్చామని, వర్క్ బుక్ లు అందజేశామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని పిల్లలకు సూచించారు. తల్లికి వందనం కింద నలుగురు పిల్లలకు సాయం అందించడంతో పాటు.. మంత్రి నారా లోకేష్ తమ పట్ల చూపించిన ఆపాయ్యత పట్ల మాధవి, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# డా.ఎంజీఆర్ డిగ్రీ కాళాశాలకు కోటి రూపాయలు మంజూరు

ముమ్మిడివరం లో డాక్టర్ ఎంజీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కోటి రూపాయలు ముమ్మిడివరం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మంజూరు చేయించారు.

ముమ్మిడివరం ప్రధాన కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల దుస్థితిని కొద్దిరోజుల క్రితం కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ తో ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధురీలు చర్చించారు.

డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో కళాశాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు,.

జూనియర్ కళాశాల ప్రాంగణంలో మూడు ఎకరాలు స్థలాన్ని డిగ్రీ కళాశాలకు భూసేకరణ చేయించడం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు జరిగిందన్నారు.

ఐదేళ్లలో నియోజవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

# పాఠశాల విద్యాశాఖలోని డిఈఈ సెట్ అడ్మిషన్స్ లలో ఈడబ్లుఎస్ కోటా వెంటనే అమలు జరపాలి

## తెలంగాణ శ్రీవైష్ణవ రాష్ట్ర సేవా సంఘం డిమాండ్




హైదరాబాద్ జూలై 10 పాఠశాల విద్యాశాఖలోని డిఈఈ సెట్ అడ్మిషన్స్ లలో ఈడబ్లుఎస్ కోటా వెంటనే అమలు జరపాలని తెలంగాణ శ్రీవైష్ణవ రాష్ట్ర సేవా సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు నేడు సేవా సంఘం అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి పీచర కృష్ణమాచార్య లు ఒక ప్రకటనను విడుదల చేసారు. తెలంగాణలోని డి.ఈడి సీట్ల భర్తీ కొరకు నిర్వహించే డిఈఈసెట్ కోర్సుల్లో ఈడబ్లుఎస్ ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేద తరగతుల విద్యార్థులకు) 10% కోటా అమలు చేయకపోవడంతో దాదాపు 375 సీట్లలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన అగ్రవర్ణ విద్యార్థులకు కు నష్టం చేకూరుతుందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి సత్వరమే చొరవగైకొని, సంబంధిత డిఈఈ సెట్ కన్వీనర్ గారికి తగు నిర్దిష్టమైన ఉత్తర్వులు వెలువరించాలని విజ్ఞప్తి చేసారు.ప్రస్తుతం డి.ఎడ్ సీట్ల భర్తీలో ఈడబ్లుఎస్ అమలు చేయడం ద్వారా 375 మంది అగ్రవర్ణ పేద విద్యార్థులకు చదువుకునే (తక్కువ ఫీజుతో) అవకాశం కలుగుతుందని, దేశవ్యాప్తంగా అన్ని ‘సెట్’లలో అమలు చేస్తున్న విధంగానే, రాష్ట్రంలోని ‘డిఈఈసెట్’ లో కూడా ఈడబ్లుఎస్ కోటా అమలు చేసి, ఆర్థికంగా వెనకబడిన అగ్రవర్ణ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని “శ్రీ వైష్ణవ రాష్ట్ర సేవా సంఘం” పక్షాన ముఖ్యమంత్రిని డిమాండ్ చేసారు.

# తెలంగాణ జాగృతి లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీరన్న, ఆయన అనుచరుల చేరిక

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



కొత్తగూడెం తెలంగాణ జాగృతిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతపరుస్తున్నాంతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కనీసం జై తెలంగాణ అనడంలేదురాష్ట్రంలో పరిపాలన ఎట్లా ఉందో చూస్తున్నాంరాష్ట్రంలో సంపూర్ణ రైతురుణమాఫీ కాలేదురేవంత్ రెడ్డిని చర్చకు రమ్మంటే పారిపోయాడుచర్చకు వస్తానని రేవంత్ రెడ్డి పారిపోతున్నాడుఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి మాట తప్పిండుసింగరేణిని రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదుసింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు రావడం లేదుసింగరేణి బొగ్గు గనులను ప్రయివేటుపరం చేస్తామని అంటే చూస్తూ ఊరుకోమురేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి,అసమర్థ ముఖ్యమంత్రిఅనే బిరుదు ఇచ్చాముమహిళల పక్షాన జాగృతి పోరాటం చేస్తుందికొత్తగూడెం జిల్లా అంటే పరిశ్రమలు ఉండే జిల్లాఐటీసీలో కాలుష్యం లేకుండా పరిశ్రమ యాజమాన్యం దృష్టి సారించాలిస్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని పునరుద్ధరణ చేయాలిఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారుభద్రాచలం చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలు ఆందోళనలో ఉన్నాయిభద్రాచలం రాముడి భూములు పురుషోత్తపట్నంలో ఉన్నాయిఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకుతుమ్మల చొరవ తీసుకోవాలిజాగృతి రౌండ్ టేబుల్ సమావేశం తర్వాత కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కు తుమ్మల ఐదు గ్రామ పంచాయతీలపై లెటర్ ఇచ్చారుపురుషోత్తపట్నంలో ఉన్న రాముడి భూములను చూడటానికి వెళ్లినరామాలయం టెంపుల్ ఈవోపైదాడి చేశారుభద్రాచల రాముడు తెలంగాణ దేవుడుసీతారామ ప్రాజెక్టు ను కేసీఆర్ గారి ప్రభుత్వంలో 70 శాతం పూర్తి చేశాం.. మిగతా పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలితెలంగాణ ఆడబిడ్డ,బీసీ బిడ్డ భద్రాచలం రామాలయం ఈవోరమాదేవిపై జరిగిన దాడిని ఖండిస్తున్నాంఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణకు ఇవ్వాలని ఏపీసీఎం చంద్రబాబు నాయుడుకులేఖ రాశాముతెలంగాణలో బీసీలకు లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందిలోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు పెడితే చూస్తూ ఊరుకోముబీసీలకు లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని జూలై 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నాంరైల్ రోకోను కొత్తగూడెం జిల్లాలో ఉన్న బీసీలు జయప్రదం చేయాలి

# అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన

ఉప్పల్ ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఐపీఎస్ సీజన్ లో ఎస్ఆర్ హెచ్, హెచ్ సిఏ మధ్య టికెట్స్ విషయంలో అవినీతి ఆరోపణలు వివాదం చెలరేగింది. ఐపీఎల్ టిక్కెట్ విషయంలో అక్రమాలకు పాల్పడ హెచ్ సీ ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ని, హెచ్ సి ఏ కార్యవర్గాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. వ్యాపార వేత్తలకు హెచ్ సి ఏ అధ్యక్ష పదవి ఇవ్వడానికి డీవైఎఫ్ఐ తీవ్రంగా ఖండిచింది. సిఐడి విచారణలో హెచ్ సి ఏ అధ్యక్షుడు అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హెచ్ సీ ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ను, సిఈఓ ని, హెచ్ సి ఏ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి అనగంటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్, రాష్ట్ర నాయకులు ఆర్ఓల్ మూర్తి,విజయ్, నాగరాజు,రవి, కుమార్ రాజయ్య,ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు.సిఐడి విచారణలో హెచ్ సి ఏ అధ్యక్షుడు అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హెచ్ సీ ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ను, సిఈఓ ని, హెచ్ సి ఏ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యదర్శి డివైఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్, రాష్ట్ర నాయకులు ఖీఓ మూర్తి,విజయ్, నాగరాజు,రవి, కుమార్ రాజయ్య,ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారుల

# రాష్ట్రంలో మరో రికార్డు సాధనకు రంగం సిద్ధం

అమరావతి గురువారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0.. ఒకేరోజు రెండు కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం జరిగాయి. సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి గిన్నిస్ బుక్ రికార్డు దక్కే అవకాశం.. పాఠశాలల్లో పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాట్లు చేసారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పీటీఎం 2.0 నిర్వహించారు. విద్యార్దులు తమ తల్లుల పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

# కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి

### తల్లికి వందనం పథకం కింద నలుగురు విద్యార్థులకు అందిన సాయం

### విద్యార్థులు, వారి తల్లితో మంత్రి లోకేష్ ముఖాముఖి

### విద్యార్థుల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటానని హామీ



కొత్తచెరువు: విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పి.మాధవి, ఆమె నలుగురు పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త చెరువు బీసీ కాలనీకి చెందిన పి.మాధవికి ఎనిమిదో తరగతి చదివే బాలు, ఏడో తరగతి చదివే నరసమ్మ, ఐదో తరగతి చదివే బేబీ, మూడో తరగతి చదివే సన అనే నలుగురు పిల్లలు ఉన్నారు. మాధవి నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందింది. దీంతో పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు పాఠశాలకు చేరుకున్న మంత్రి లోకేష్ ముందగా తల్లి మాధవి, నలుగురు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. యూనిఫాం, మధ్యాహ్న భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తల్లి మాధవి మాట్లాడుతూ.. తమకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందిందని, ఆ నగదును పిల్లల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పిల్లల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని చెప్పారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగుందని ఈ సందర్భంగా విద్యార్థులు చెప్పారు. మధాహ్న భోజనంలో సన్నబియ్యం అందిస్తున్నామని, పుస్తకాల బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ విధానం తీసుకువచ్చామని, వర్క్ బుక్ లు అందజేశామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని పిల్లలకు సూచించారు. తల్లికి వందనం కింద నలుగురు పిల్లలకు సాయం అందించడంతో పాటు.. మంత్రి నారా లోకేష్ తమ పట్ల చూపించిన ఆపాయ్యత పట్ల మాధవి, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# కల్తీ కల్లు భాదితులను పరామర్శించిన మంత్రి దామోదర రాజ నర్సింహ

కూకట్పల్లి కల్తీ కల్లు బాధితులను నిమ్మో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. డాక్టర్లను అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని నిమ్స్ డైరెక్టర్ బీరప్పను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. 31 మంది నిమ్మో చికిత్స పొందుతున్నారు. అందరూ స్టేబుల్గా ఉన్నారు. ఒక నలుగురికి డయాలసిస్ చేస్తున్నారు. ఒక నాలుగైదు రోజుల్లో అందరూ డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. ఘటనపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం విచారణ చేయిస్తుంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి ఘటనలు పునరావృతం అవకుండా చర్యలుంటాయని అన్నారు,.

# సెక్రటేరియట్ లోని ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ లో గురుపౌర్ణమి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ గురుపౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని ఆర్ అండ్ బి శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఆర్ అండ్ బి శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి రోజున తన శాఖ ఉద్యోగులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల మంత్రి వారిని అభినందించి,గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ప్రేమ్,ఆర్ అండ్ బి శాఖ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులోకి ఈడీ

### బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులోకి ఈడీ ఎంట్రీ..

### విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్ తో సహా 29 మంది సినీ ప్రముఖులపై కేసు నమోదు

హైదరాబాద్ జూలై 10 బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులోకి ఈడీ ఎంటరైంది. విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్ సహా 29 మంది సినీ ప్రముఖులపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదుచేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు. ఇక సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్సర్లలో నీతూ అగర్వాల్, విష్ణు ప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత వంటి పేర్లు ఉన్నాయి. వీరితోపాటు మరికొందరు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్ల్యుయెన్సర్లపై ఈడీ కేసు నమోదుచేసింది.

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే యాంకర్లు విష్ణుప్రియ, రీతు చౌదరి, శ్రీముఖి, శ్యామలను విచారించిన విషయం తెలిసిందే. అదేవిధంగా 19మంది యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మీ డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి.

ఈడీ కేసు నమోదుచేసింది వీరిపైనే..

1. రానా దగ్గుబాటి,2. ప్రకాష్ రాజ్,3. విజయ్ దేవరకొండ,4. మంచు లక్ష్మి,5. ప్రణీత,6. నిధి అగర్వాల్,7. అనన్య నాగెళ్ల,8. సిరి హనుమంతు,9. శ్రీముఖి,10. వర్షిణి సౌందరరాజన్,11. వాసంతి కృష్ణన్,12. శోభా శెట్టి,13. అమృత చౌదరి,14. నయని పావని,15. నేహా పఠాన్,16. పాండు,17. పద్మావతి,18. ఇమ్రాన్ ఖాన్,19. విష్ణు ప్రియ,20. హర్ష సాయి,21. బయ్యా సన్నీ యాదవ్,22. శ్యామల,23. టేస్టీ తేజ,24. రీతు చౌదరి,25. బండారు శేషాయని సుప్రీత,26. బెట్టింగ్ యాప్‌ల నిర్వహణ,27. కిరణ్ గౌడ్,28. అజయ్, సన్నీ, సుధీర్ (సోషల్ మీడియా ఇన్ఫ్ల్యుయెన్సర్లు),29. యూట్యూబ్ చానెల్ 'లోకల్ బాయ్ నాని' మొదలగు వారు ఉన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

### పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ మీటింగ్

### భవిషత్ లో అనారోగ్యంతో పిల్లలు మృత్యువాత పడకూడదు

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

అల్లూరి జిల్లా పాడేరు, జూలై 10: రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. పాడేరు మండలం గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సర్వశిక్షాభియాన్ ఏర్పాటు చేసిన మెగా పి టి ఎమ్ 2.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మీయ కలయిక సమావేశం జిల్లాలో 2900 పాఠశాలలో కార్యక్రమం జరిగిందన్నారు. పాఠశాలలో వసతులు సమాకూర్చడంతో పాటు విద్యాప్రమాణాల స్థాయి ఎలా ఉందొ ప్రతీ విద్యార్ధి తల్లిదండ్రులు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసిందని, జిల్లాలో తల్లికి వందనం సంబంధించి ఎంత మంది పిల్లలు ఉన్న తల్లులకు తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలో 1,52,013 మంది తల్లులు ఉండగా 1,56,182 మంది పిల్లలకి గాను తల్లుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో రూ.20కోట్ల, 30లక్షల, 6,600 జామచేయడం జరిగిందన్నారు. ఈరోజు కార్యక్రమానికి సుమారు 95 శాతం తల్లిదండ్రులు హాజరుకావడం చాలా ఆనందంగా ఉందన్నారు.జిల్లాలో 80% మంది పిల్లలు రెసిడెన్సియల్ లో ఉంటున్నారని, జిల్లా పిల్లలు క్రమశిక్షణతో ఉంటారన్నారు. యోగాంధ్రాకి హాజరై క్రమశిక్షణ తో పాల్గొని జిల్లాకి మంచి పేరు తెచ్చారని అభినందనలు తెలిపారు. పిల్లల భవిషత్ తీర్చిదిదెది ఉపాధ్యాయలదే అన్నారు. విద్యా శాఖ మంత్రివర్యులు విద్యాభివృద్ధికి ఎన్ని పథకాలు అందజేసినా చాలదని గుర్తించి, మెగా పేరెంట్స్ మీటింగ్ మంచి ఫలితాలు ఇస్తుందని గుర్తించి గౌరవ విద్యాశాఖా మంత్రివర్యులు నారా లోకేష్ గారు ఈ కార్యక్రమం రూపొందించారన్నారు. పిల్లలో ఉన్న సృజనత్మకత గుర్తించాలాన్నారు. ఉపాధ్యాయులు ఏజన్సీ ప్రాంతంలో కష్టపడి విద్యను అందజేస్తున్నారన్నారు. మన ప్రాంత అభివృద్ధికి చదువే కీలకమన్నారు. ఈ సంవత్సరం 30వేల ఎకరాలు కాఫీ మొక్కలు పెంపకానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిషత్ లో అనారోగ్యంతో పిల్లలు మృత్యువాత పడకూడదని సకాలంలో వైద్యం అందించేలా ముందస్తు చేర్యలు చేపట్టాలన్నారు. నాటు వైద్యనికి, పసర మందులు వాడకూడదన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.కార్యక్రమంలో ముందుగా పిల్లలతల్లి తండ్రులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు అందిస్తున్న ప్రోగ్రస్ రిపోర్ట్ చూస్తున్నారా, పిల్లలకు ఎ సబ్జక్ట్ ఎలా చేదువుతున్నారు అన్న అంశాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం సొమ్ము పడిందా అని తల్లులతో ఆరాతీశారు. ప్రభుత్వ అందిస్తున్న సొమ్మును సుకన్య సమృద్ధి యోజనలో పొదుపు చేసుకోవాలన్నారు. అలాగే స్కూల్ యూనిఫామ్ లో లేని పిల్లలను గుర్తించి ఎందుకు యూనిఫామ్ ఇవ్వలేదు అని ట్రైబల్ వెల్ఫర్ ఉపసంచాలకులు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడి ఆరాతీసి వెంటనే యూనిఫామ్ అందించేలా చేర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లులకు పాద పూజ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పిల్లలు తయారు చేసిన క్రాఫ్ట్ ఐటమ్స్ తిలకించారు. 70వేలు గ్రీన్ పాస్ పోర్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మొక్కలు అందజేసిన పాస్ పోర్ట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ బాలికలే ఎక్కువ శాతం ఎన్రోల్ అవుతున్నారన్నారు. పిల్లలు మీ అభివృద్ధికి అవసరం అందుకు పిల్లలని స్కూల్ పంపాల్సిన భాద్యత తల్లిదండ్రులదె, నెలకి ఒక సారి పాఠశాలలకి తల్లిదండ్రులు వచ్చి పిల్లల చదువు తదితర అంశాలపై ఆరా తీయడమే కాకుండా మీ పిల్లకి అభిరుచిని గుర్తించి వారి అభ్యున్నతికి మార్గదర్శులు కావాలన్నారు.మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజున ఇటువంటి మహోత్తర కార్యక్రమం ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై దృష్టి సారించింది. పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందన్నారు. శారీరక మానసిక అభివృద్ధికి కావలసిన ఆహారాన్ని అందజేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం కాస్మోటిక్స్ అందజేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మంచి స్థాయికి వెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పథకాలు అందజేస్తుందన్నారు. యోగా ఆవశ్యకతను తెలిపారు. సంకల్పం ఉంటే ఎవరైనా ఏదైనా చేయగలరు అన్నారు. మానసిక వత్తిడి తగ్గించుకోవడానికి యోగ అవసరం అన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలో 1.7 లక్షల మంది పిల్లలు కిట్స్ అందజేయడం జకరుగుందాన్నారు, ఒక లక్షలు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ప్రగతి చదివి వినిపించారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలు, తల్లిదండ్రులు, పిల్లలతో వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహించారు. టకాఫోర్ లో జిల్లా కలెక్టర్ బృందం విజయం కైవసం చేసుకున్నారు. అనంతరం అతిధులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు లతో కలసి సహబంతి భోజనం చేశారుకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రాహ్మజీ రావు, సర్వశిక్షాభియాన్ ఎపిసి స్వామి నాయుడు, ట్రైబల్ వెల్ఫర్ ఉపసంచాలకులు ఎల్.రజనీ, ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణా రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సింహాచలం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నిన్ను ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలి : హరీశ్



హైదరాబాద్ నిన్ను ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలి హరీశ్ కేసీఆర్‌ను 100 కొరడా దెబ్బలు కొట్టాలంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ స్పందించారు. ఈ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ నీటి హక్కులు తాకట్టు పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలంటూ పేర్కొన్నారు. రేవంత్ వ్యాఖ్యలపై మండలిలో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామన్నారు.

# మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనుల వేగం పెంచాలి:

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ప్రతి జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు పాఠశాలలు, అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా పరిషత్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంకా గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి రెవిన్యూ, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో నూరు శాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణం వంటి పనులు, పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మంజూరైన సైన్స్ ల్యాబ్ గదులు, కంప్యూటర్ గదులు అదనపు తరగతి గదుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి మార్చిన 73 అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు అవసరమని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తీగుల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు ఆకస్మిక తనిఖీలు



సిద్దిపేట జగదేవ్ పూర్ మండలంలోనీ తీగుల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు ఆకస్మిక తనికీలు నిర్వహించారు. తీగుల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు. డ్యూటీ డాక్టర్ లేరని ఆరా తియ్యగా వట్టిపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు కు వెళ్ళారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రోగులకు వైద్యం అందించడం డాక్టర్ ముఖ్యమైన విధి అని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు రోజు 9 గంటలకే ఆసుపత్రిలో ఉంటూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వైద్యం విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, లోపల అన్ని పరికరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్ వెరిఫై చేశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని సదుపాయాలు పిఎచ్సి లో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంట్ కలెక్షన్ లేదని తెలుపగా విద్యుత్ శాఖ అధికారులు తాత్కాలికంగా కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు తెలిపారు. తరచూ పిహెచ్సి ని మండల అధికారులు పర్యటించి రోగులకు అందించే సేవలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పీహెచ్ సీ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో చెట్లపొదులు తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు.తీగుల్ గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంట చేయడంలో ఆలస్యం, వాటర్ వృధాగా పోయిన పట్టించుకోవట్లేదని వంట సిబ్బంది నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం రోజు వంట చేయట్లేదని ప్రిన్సిపల్ వంట సిబ్బందిపై కంప్లైంట్ చేయగా మెనూ ప్రకారం వండకపోతే విధుల్లో నుండి తొలగించాలని నిర్లక్ష పనులు సమాధానాలు తెలిపితే ఉపేక్షించేది లేదని ప్రిన్సిపల్ కి తెలిపారు. ఎంపీడీవో రోజు మానిటరింగ్ చెయ్యాలని ఈ రోజు మెనూ పాటించట్లేదని స్కూల్ రిజిస్టర్ లో రాసి ఆ రిపోర్ట్ ను డిఈఓ కీ పంపించాలని తెలిపారు.తీగుల్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం లో మెనూ ప్రకారం పెట్టట్లేదని ప్రిన్సిపల్ పై అగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల పట్ల సహృదయ భావంతో వెలగాలని తన సొంత పిల్లల్లాగా చూసుకోవాలని తెలిపారు. నాలుగో తరగతిలో ఏకలవ్య పాఠం గూర్చి పిల్లలను పలు ప్రశ్నలు అడిగారు. గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని చదవాలని సబ్జెక్టును అర్థం చేసుకోవాలని సూచించారు. రిజిస్టర్ లో మెనూ పాటించట్లేదని రిపోర్టు రాయాలని ఎంపీడీవోకు సూచించారు. 21 సంవత్సరాల నుండి టీచర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన బాల్ రెడ్డి ఇంకను పాఠశాలలో బోధిస్తున్నందుకు భావితరాలకు మీరు ఒక ఆదర్శమని వారిని అభినందించారు.తిగుల్ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రం-1 నీ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు భోజనం అందించాలని ఆయాకు తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. పిల్లలను ప్రేమగా చూడాలని పూర్వ ప్రాథమిక పాఠశాల లో అందించాల్సిన పాటలు, చాట్స్ ఇలా అన్ని యాక్టివిటీస్ పిల్లలతో చేయించాలని టీచర్ కి తెలిపారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ నిర్మల, ఎంపీడీవో రామిరెడ్డి, పోలీసు మరియు గ్రామపంచాయతీ అధికారులు తదితరులు ఉన్నారు.

# రాయచోటిలో ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడపాలి

రాయచోటి, అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడపాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం రాయచోటిలో విశ్వనాథరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో, కడప రోడ్డులో జిల్లా కలెక్టర్, యస్ పి కార్యాలయాలు ఒకచోట, గాలివీడు రోడ్డులో కోర్టు సముదాయం మరోకచోట, రాజంపేట రోడ్డులో కొన్ని కార్యాలయాలు, పీలేరు రోడ్డులో ఆర్టీఓ కార్యాలయం, మరియు ఇతర జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు దూరదూరంగా ఉన్నాయి . పట్టణానికి నాలుగో వైపులా ఉన్న రోడ్లలో కొన్ని కొన్ని కార్యాలయాలు వ్యాపార సముదాయాలు హోటల్లు చిన్నచిన్న ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటితోపాటు భవన నిర్మాణ కార్మికులు ఇతర కూలీలు ఈ పనుల కోసం వెళ్లాలంటే ఆటోలకు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలు, కార్మికులు చిరు వ్యాపారులు ,ఉద్యోగులు, ప్రజలు నాలుగో వైపు వెళ్లాలంటే ఆటోలో ప్రయాణం చాలా భారంగా ఉందని దీనంగా చెబుతున్నారు. రాయచోటి బస్టాండ్ నుంచి కలెక్టరేట్ కు వెళ్లాలంటే ఆటోలో 50 రూపాయలు అడుగుతున్నారని తెలిపారు. దీంతో రాయచోటి బస్టాండ్ నుంచి నారాయణరెడ్డి పల్లె వరకు గాలివీడు మార్గంలోని మా మాధవరం వరకు రాజంపేట రోడ్డులోని సిబ్యాల వరకు కడప రోడ్డులోని పాలన్న గారి పల్లె వరకు ఆర్టీసీ టౌన్ సర్వీసులు నడిపితే అందరికీ అనుకూలంగా ఉంటుందని వివరించారు. ఉన్నప్రభుత్వకార్యాలయాలకు వెళ్ళాలంటే ఆటో చార్జీలు ప్రజలకు ఆర్థిక భారంగా ఉందని ఆయన తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు ప్రత్యేక చోరవ తీసుకోని ఆర్టీసీ బస్టాండ్ నుండి రాయచోటి రింగ్ రోడ్డుపైన క్లాక్ వైస్, యాంటీ క్లాక్ వైస్, అలాగే పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంబడి ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యా ప్రగతి



రాయచోటి, జూలై 10: పాఠశాలల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉన్నప్పుడే విద్యా ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా పంచాయతీ అధికారిని రాధమ్మ అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశము 2.0 కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు పాఠశాల వైపు అడుగులు వేసినప్పుడు సహవాసం అభ్యాసం మధ్య బంధం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల అభ్యాసం, ప్రవర్తనల గురించి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. తెలుగుదేశం నాయకులు పూర్వ విద్యార్థి నాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ పేద పిల్లల విద్యాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, బ్యాగు, బూట్లు ఉచితంగా సకాలంలో



అందించబడ్డాయన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో బూత్ తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నది. తల్లిదండ్రులను తరగతి గదులలో మొదట సమావేశపరచి విద్యా ప్రగతి గురించి చర్చించారు. అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా పంచాయతీ అధికారిని రాధమ్మ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం జరిగింది. మొత్తం 147 మంది తల్లిదండ్రులతో నేటి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం విజయవంతంగా నిర్వహించబడినదని ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. తల్లి పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమం కింద మొత్తం 206 మొక్కలు విద్యార్థులు నాటారన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మత్తు పదార్థాల కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులతో పాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎన్ఎం ఖాజాబీ పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం చేసిన వంటలన్నీ రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ, పేరెంట్ కమిటీ చైర్ పర్సన్ రెడ్డి రాణి, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఏఎస్ఐ బాదుల్లా,దాతలు,తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరుణ్ హై స్కూల్ నందు ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

## పులకించిన ఆటల పోటీలు

## వన్నెతెచ్చిన ముగ్గుల పోటీలు

బ్రహ్మంగారి మఠం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న వాటిలలో పిటిఎం 2.0 కార్యక్రమం ఒకటి. అందులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని వరుణ్ హై స్కూల్ నందు కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో అబ్జర్వర్ అగ్రికల్చర్ అధికారి సాయికుమార్ అధ్యక్షతన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం వైభవపేతంగా జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అటు విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు ఒకరికి ఒకరు పోటీలు పడి ముగ్గులు వేసి ఎవరికివారు తీసుపోని విదంగా ముగ్గులపై రంగులద్ది పిటిఎం2.0 వచ్చేలాగా కొందరు వేయగా, మరికొందరేమో గురువారం గురు పౌర్ణమి కాబట్టి గురుపౌర్ణమి వచ్చేలాగా ముగ్గులను వేసి ఆకట్టుకున్నారు. అలాగే మ్యూజికల్ చైర్స్ ఆటలో మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందంగా కుర్చీలాట ఆడారు. అదేవిధంగా పురుషులు కూడా వారి కేటాయించిన పోటీలలో విజయవంతంగా పాల్గొన్నారు. అయితే గురుపౌర్ణమి సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు తమ కన్న బిడ్డల చేత మల్లెపూలతో పాదాలను అలంకరించి తల్లిదండ్రులకు పాద నమస్కారం చేయగా ఆ బిడ్డలను ఆ కన్న తల్లులు అక్షింతలు వేసి ఆశీర్వదించి దీవించారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కు మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వెంకటరమణారెడ్డి, అబ్జర్వర్ సాయికుమార్ తల్లిదండ్రులు కలసి మాట్లాడుతూ ఈరోజు పిటిఎం 2.0 కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగిందని ప్రతి విద్యార్థిలో మార్పు రావాలి అంటే మా వంతు బాధ్యత కూడా ఉండాలని తల్లిదండ్రులు పేర్కొనటం విశేషం. అదేవిధంగా అబ్జర్వర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థిని విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నడవడిక వచ్చి మంచి మార్గంలో నడిచేందుకుగాను అదేవిధంగా చదువులోనూ ముందడుగు వేసేందుకు మంచి పద్ధతులు నేర్చుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు ఉదయం లేచి పాఠశాలకు వెళ్లే ముందుగా తల్లిదండ్రులకు పాద నమస్కారం చేయడం అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో చాలా చురుకుగా పాల్గొన్నారని ఆయన కితాబ్ ఇచ్చారు. ఈ పోటీలలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కూడా పాల్గొనడం తమకు ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ ,విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తరఫున బహుమతులను ప్రధానం చేశారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టును తమ తల్లి ,తండ్రికి గుర్తుగా నాటి వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పిలుపునివ్వడంతో వారు కూడా అందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ప్రణయ్ కుమార్ ఉపాధ్యాయులు రామయ్య, ఓబుళపతి, రామచంద్రారెడ్డి, నాగార్జున ,కళ్యాణి సుభాషిని, భారతి, సౌజన్య సునీత, బాలసుబ్బయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన పిటీఎం 2.0: మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కేజీబీఎస్ ఆర్సీఎం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం పాఠశాల తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం నిర్వహించి ఆటల పోటీలను ఏర్పాటు చేసి తద్వారా గెలిచినటువంటి వారికి బహుమతులను ప్రధానం చేశారు కాగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సి వీరనారాయణరెడ్డి పాల్గొనగా బాలికల పాఠశాలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహులు వెల్లటూరు సాంబశివారెడ్డి పూజా సేవలు పాల్గొనగా రేకలకుంట ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు యువ నాయకుడు కాణా

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : లోకేష్

అమరావతి జూలై 10 మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులేనని ఎపి మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రతి విజయం వెనుక గురువు ఉంటారని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్త చెరువు జడ్పి పాఠశాలలో మెగా పిటిఎం 2.0 కార్యక్రమం నిర్వహించారు. పేరెంట్స్, టీచర్ల మెగా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్స్ మీటింగ్ జరుగుతోందని చెప్పారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు చంద్రబాబు నాయుడు, లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ అని తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని తెలియజేశారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో నాణ్యత లేని యూనిఫామ్ లు ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని పేర్కొన్నారు.షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆర్థిక సాయం చేశామని, పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేదని చెప్పారు. అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటాలని ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని, ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సవాల్ విసిరారని అన్నారు. పవన్ సవాల్ ను తాను స్వీకరిస్తున్నానని, విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతాం అని సూచించారు. పరీక్షల్లో ఒక్క మార్కు తగ్గిందని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో ఫెయిల్ అయితే మళ్లీ కష్టపడి గెలుద్దాం అని మన తల్లిదండ్రులకు బహుమతిగా ఇవ్వాలని చెప్పారు. తాను విద్యాశాఖను తీసుకుంటే చాలా మంది ఫోన్ చేశారని, కష్టమైన విద్యాశాఖ ఎందుకు అవసరమా? అన్నారని, కష్టపడడమంటే తనకు ఇష్టం అని చెప్పానని నారా లోకేష్ స్పష్టం చేశారు.

## సిఎం చంద్ర బాబు నాయుడుకు కొమ్ము కాస్తూ ఎల్లో మీడియా

## మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫైర్

అమరావతి జూలై 10 సిఎం చంద్ర బాబు నాయుడుకు కొమ్ము కాస్తూ ఎల్లో మీడియా మరింత దిగజారిపోయిందని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బంగారుపాళ్యానికి వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా వచ్చారని అన్నారు. చంద్రబాబు, ఎల్లో మీడియాపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాలోని బంగారుపాళ్యంలో జగన్ మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఆగ్రహాన్ని రాష్ట్రం మొత్తం చూసిందని, రైతులను అసాంఘిక శక్తులుగా చిత్రీకరించడం తమకే చెల్లిందని విమర్శించారు. వ్యవసాయం, రైతుల పట్ల తప్పుడు రాతలు రాయిస్తారా? అని నిలదీశారు. మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా రాశారని, ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏమైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. పాలకుడని చెప్పుకోవడానికి, పత్రికలు అని చెప్పుకోవడానికి తమ ఎల్లో మీడియాకు సిగ్గుండాలని ఎద్దేవా చేశారు.పండిన పంటను కొనేవాడు లేక రైతులు పారబోస్తున్నారని, ఇలాంటి ఘటనలకు మనమంతా సాక్షులమేనని చెప్పారు. 2.2 లక్షల ఎకరాల్లో 6.5 లక్షల టన్నుల పంట.. 76 వేల రైతు కుటుంబాల సమస్య ఇది అని రైతులు తమ కంటికి దొంగలు, రౌడీలు మాదిరిగా కనిపిస్తున్నారా? అని మండిపడ్డారు. రైతులు కష్టాల్లో లేకుంటే మామిడికి రూ. 4 ఎందుకు ప్రకటించారని, మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు? అని జగన్ ధ్వజమెత్తారు. తమ హయాంలో కిలో మామిడిని రూ. 25-29 కి కొనుగోలు చేశారని, మేలో తెరవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను ఆలస్యంగా ఎందుకు తెరిచారని అన్నారు. తమ వాళ్లకు మేలు చేసే ఉద్దేశంతోనే ఇదంతా చేశారా? అని తమర్ని నిలదీస్తే తప్పుడు రాతలు రాయిస్తారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ పంటకూ కనీస మద్దతు ధర లేదని, తమ హయాంలో రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరకరణ నిధి పెట్టి..రూ.7,800 కోట్లు ఖర్చు చేశామని తెలియజేశారు.రైతులు నష్టపోతున్నా తమరెందుకు ఆ పని చేయడం లేదు? అని ఏ పంటకు ఏ ధర ఉందనే సిఎమ్ యాప్ ఏమైందీ? అని ప్రశ్నించారు. గతేడాది తమరు ఇస్తానన్న రైతు భరోసా రూ. 20 వేలు ఇవ్వలేదని, ఈ ఏడాది కూడా దాని గురించిన ప్రస్తావన లేదని తమ హయాంలో మే చివరికల్లా పెట్టుబడి సాయం ఇచ్చేవాళ్లమని, ఉచిత పంటల బీమా, ఇన్ పుట్ సబ్సీడీని అటకెక్కించారని చురకలంటించారు. ఇ- క్రాప్ విధానాన్ని, ఆర్ బికెలను నిర్వీర్యం చేశారని, టెస్టింగ్ ల్యాబ్ లను సైతం నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. రైతుకు తోడుగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారని, ప్రశ్నించిన తమపైన, రైతులపైన అవాకులు, చవాకులు పేలుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోండి చంద్రబాబూ అని జగన్ హెచ్చరించారు.

## వడోదరలో గంభీర బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలి

## కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 10 గుజరాత్‌లోని వడోదరలో నిన్న గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ప్రాంతంలో రెండవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, అదే సమయంలో దర్యాప్తు కూడా జరగాలని ప్రియాంక గాంధీ అన్నారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ అంశంపై స్పందించారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గుజరాత్ వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి ఇటీవలి విషాదాలు నాయకత్వ సంక్షోభం, అవినీతి, అసమర్థత ఫలితంగా జరిగాయని ఆరోపించారు.వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా విలేకరులతో మాట్లాడుతూ, 'ఇవాళ మరో మూడు మృతదేహాలను వెలికితీయడంతో మృతుల సంఖ్య 15కి చేరుకుంది. నలుగురు గల్లంతయ్యారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం 4 కి.మీ. మేర గాలింపు, రక్షణ చర్యలు నిర్వహిస్తున్నాయి' అని చెప్పారు. నదిలోకి పడిపోయిన రెండు వాహనాల గురించి ప్రజల నుండి వివరాలను కోరుతున్నామన్నారు. వర్షం పడుతుండటంతో, నదిలో నీటి మట్టం పెరిగిందని కలెక్టర్ తెలిపారు. అయితే, విరిగిన వంతెనపై వేలాడుతున్న ట్రక్కు గురించి అడిగినప్పుడు, 'ఇది ఖాళీ ట్యాంకర్. మేము దానిని తరలిస్తే, అది కింద పడిపోవచ్చు. సరిగ్గా కిందనే సహాయక చర్యలు జరుగుతున్నందున లారీని స్థిరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాం' అన్నారు. ఇలా ఉండగా, బ్రిడ్జి కూలిన ఘటనలో మృతుల సంఖ్య నేడు 15కి పెరిగిందని, ఇవాళ మరో మూడు మృతదేహాలను వెలికితీసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. గల్లంతైన నలుగురి కోసం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వడోదర - ఆనంద్‌లను కలిపే భారీ గంభీర బ్రిడ్జిలో కొంత భాగం కూలిపోయి దిగువన ఉన్న మహిసాగర్ నదిలో పడిపోయిన సంగతి తెలిసిందే

# గృహ నిర్మాణానికి ఎంపీడీవో శ్రీకారం



**అందోల్ నియోజకవర్గంలో ప్రతినిధి (జులై10ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గం మండల కేంద్రంలో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, బసన్నగారి బలరాం తో కలిసి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు, ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లాఉపాధ్యక్షులు బలరాం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రతి హామీని, ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని అన్నారు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, మండల వికలాంగుల సంఘం, ఉపాధ్యక్షులు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు....

## అక్రమంగా మట్టి తవ్వకాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు, 05 ట్రాక్టర్లు,01 జెసిబి స్వాధీనం.

### నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి తవ్వకాలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవు. టాస్క్ ఫోర్స్ సీఐ నటేష్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ముస్తాబాద్,( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వి తరలిస్తున్నరన్న సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ ఆధ్వర్యంలో దాడులు చేయగా 05 ట్రాక్టర్లు, ఒక జెసిబి స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం, ట్రాక్టర్లు, జెసిబి వాటి డ్రైవర్లను ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి తవ్వకాలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని, జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతి పొందాలని, లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించిన, తవ్వకాలు చేసిన, మట్టిని నిల్వచేసిన సమాచారం అందించాలని తెలిపారు.

## శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ సంస్కృత విద్యాసంస్థలలో వ్యాస పూర్ణిమ సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన కార్యనిర్వాణాధికారి రాధాబాయి పాల్గొని, ఆమె ప్రసంగిస్తూ వ్యాస మునీంద్రుని గొప్పతనాన్ని మరియు గురువు యొక్క విశిష్టతను తెలుపుతూ, సనాతన ధర్మ వైభవాన్ని తెలిపారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీహరి శర్మ ప్రసంగిస్తూ విద్యార్థులను చెడు అలవాట్లకు



ఆకర్షితులు కాకుండా బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను పొందాలని ఉద్బోధించారు. దీనిలో భాగంగా పూర్వ విద్యార్థి కొంకటి సుభద్ర బాలకిషన్ విద్యార్థి గురువులు చెప్పిన మాటలను, పాఠాలను సరిగ్గా విని మంచి ఉద్యోగాలు సంపాదించాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా చదువులో ప్రతిభ చూపిన పదిమంది విద్యార్థులకు నగదు పురస్కారం బహూకరించి ప్రోత్సహించారు. విద్యాసంస్థల ఏఈఓ జయకుమారి సంస్కృత విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఆవుల మల్లారెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల గొప్పతనాన్ని తెలుపుతూ విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. దీనిలో విశిష్ట అతిధులు సముద్రాల వేణుగోపాలాచార్యులు, ఎర్రోజు వెంకటేశ్వర్లు, మరియు వైస్ ప్రిన్సిపల్ రమాదేవి,కార్యనిర్వాన ఏఈఓ జయకుమారి, సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చే ఐదేళ్లలో కొత్తగా పట్టాలు ఎక్కనున్న వెయ్యి రైళ్ళు

### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 10 దేశంలో జనాభా విపరీతంగా పెరుగుతోంది. అందుకు అనుగుణంగా ప్రయాణ సౌకర్యాలు పెరగడం లేదంటూ సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాంటి వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు.గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు. ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15 వందల లోకోమోటివ్‌లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు.మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు.ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు

## ఆర్థిక సాయం అందజేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు



**ఖమ్మం ప్రతినిధి జులై 10 (ప్రజాబలం)** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇలాసాగరపు విశ్వనాథం కుటుంబాన్ని పరమర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు ఖమ్మం జిల్లా కమిటీసభ్యులు కొణిజర్ల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇలాసాగరపు విశ్వనాథం అనారోగ్యం చేత ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు వారి ఇంటికి వెళ్లి విశ్వనాథ%శీ% సతీమణిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడమైనది ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ కోశాధికారి కొలిచలం చిరంజీవి గౌరవ సలహాదారు డేర్ విద్యా సంస్థల చైర్మన్ కిరణ్ గౌరవ సలహాదారు కోళ్లురి పరుశురాములు సయుక్త కార్యదర్శి గుమ్మడెల్లి సైదారవు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ కొణిజర్ల మండల ఇంచార్జ్ ఇలాసాగరపు ప్రసాద్ జిల్లా యువత అధ్యక్షులు రాచర్ల రాజు యూత్ సభ్యులు పోరళ్ల కృష్ణ స్థానిక కుల బ%శీ%దువులు పాల్గొన్నారు

## రైతుల భూములపై పరిశ్రమల పేరుతో లాక్కోవడం దారుణం...

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 10(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్యను గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలిశారు.బిఆర్ఎస్ శ్రేణులతో కలసి కలెక్టర్ కు సమస్యలపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన లెటర్ ప్యాడ్ తో ఉన్న వినతి పత్రం అందజేశారు,కొండాపూర్ మండలం మందాపూర్ , మునిదేవునిపల్లి గ్రామాలలో పరిశ్రమల పేరుతో రైతులు సాగు చేస్తున్న భూములను ప్రభుత్వం గుంజుకోవాలని చూస్తుందని రైతుల నుంచి భూములను లాక్కుంటే రైతులు రోడ్డున పడుతారాని అన్నదాతల బతుకులు చిన్నాభిన్నం చేసేలా ప్రభుత్వం ప్రతిపాదనలు ఉంచడం సరి కాదన్నారు,మునిదేవుని పల్లి గ్రామంలోని (92) (112) (154) సర్వే నెంబర్ లలో 293 ఎకరాల భూమి ... మందాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 22లో 321 ఎకరాల భూమి మొత్తం 614 ఎకరాలు దళితులు ,బీసీల భూములను పరిశ్రమల పేరుతో లాక్కోవడం సరికాదు అలియాబాద్ , తోగర్ పల్లి గ్రామాలలో శివారులో 43 ఎకరాలు రైతులకు సమాచారం ఇవ్వకుండా ముందస్తు పొజిషన్ తీసుకున్నారు అక్కడి భూమి విలువ రూ.రెండున్నర కోట్లు చొప్పున ఉంది రైతులకు పరిహారం నిర్ధారణ చేయలేదుసాగుకు అనుకూలంగా లేని భూమిని చూసుకొని కేటాయించుకోవాలి సూచించారు,రైతులు ప్రస్తుతం ఎక్కడి భూమిలో వర్షాధారణ పంటలు వేస్తుండగా, మరి కొందరు బోర్లు వేసుకొని కూరగాయలు, పండ్లు తోటలు సాగు చేస్తున్నారని గుర్తు చేశారు,ఏ పరిశ్రమ కోసం ప్రభుత్వం భూములు తీసుకుంటుంది... ఎలాంటి సమాచారం లేకుండా రైతుల సాగు భూమిని ప్రభుత్వం గుంజుకుంది...భూమి తీసుకున్న వారికి 6 వందల గజాలు స్థలం ఇవ్వాలి ఆది ఎక్కడ ప్రస్తావన లేదు దళితుల బీసీల భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నారు పరిశ్రమ పేరుతో లాక్కుంటే రైతులు రోడ్డున పడుతారు అమాయక రైతులను మోసం చేస్తూ రైతుల పొట్ట కొడుతూ రైతుల భూములపై పరిశ్రమల పేరుతో ప్రభుత్వం తీసుకోవాలని చేస్తున్నది నియోజకవర్గంలోని పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు,సంగారెడ్డి ,సదాశివపేట పట్టణాలలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ పనులు పూర్తి స్థాయిలో త్వరగా పూర్తి చేయాలని కోరారు మంజూరైన నిధులు సదాశివపేట ,సంగారెడ్డిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,సదాశివపేట ఎంపీపీ బిల్డింగ్ మిగిలిన పనులకోసం 85 లక్షలు మంజూరు చేయాలని కోరారు,బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత పాటించాలని, బైపాస్ రోడ్డు వెడల్పు కోసం చేసిన సర్వే విధంగానే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు,సిద్ధాపూర్ రోడ్డు పనులు పూర్తి కాకముందే సంబంధిత కాంట్రాక్టర్ వెళ్లి పోయాడు రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు,కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, పాల్గొన్నారు.

## ఇన్‌కం ట్యాక్స్ 2025 ఫైలింగ్ విషయంలో కొత్త మార్పులు

న్యూ డిల్లీ జూలై 10 ( ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇన్‌కం ట్యాక్స్ 2025 ఫైలింగ్ విషయంలో కొత్త మార్పులు వచ్చాయి. ఈ మార్పులు పన్ను దాఖలు ప్రక్రియను మరింత సురక్షితంగా, పారదర్శకంగా మార్చే ఉద్దేశంతో తీసుకొచ్చారు. ఈ కొత్త నిబంధనలు తెలుసుకుని ముందుగానే పాటించడం ద్వారా, ఫైలింగ్ సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండవచ్చు.

ఇన్?కం ట్యాక్స్ 2025 కొత్త రూల్స్.. ఈ అప్‌డేట్ ప్రక్రియ తప్పనిసరి

మీరు ఇన్?కం ట్యాక్స్ ఫైల్ చేస్తున్నారా. అయితే ఓసారి కొత్తగా మారిన రూల్స్ గురించి తెలుసుకోండి మరి. ఎందుకంటే ఆదాయపు పన్ను శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇమెయిల్ ఐడీ లేదా మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడానికి ఠఖ ప్రమాణీకరణని తప్పనిసరి చేసింది. ఈ కొత్త విధానాన్ని భద్రతను పెంచడం, దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రవేశపెట్టారు. ఇది ప్రస్తుతం పన్ను చెల్లింపుదారుల వివరాల గుర్తింపును నిర్ధారించడం కోసం అమలులోకి వచ్చింది. ఈ మార్పులు పన్ను వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చడానికి ఉద్దేశించినవి.

ఎందుకు తప్పనిసరి..

ఈ రూల్ అనధికార మార్పులను నిరోధించడానికి రూపొందించారు. ఆ క్రమంలో ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఠఖ పంపబడుతుంది. దీనివల్ల నిజమైన ఖాతాదారుడు మాత్రమే సంప్రదింపు వివరాలను మార్చుకునే అవకాశం ఉంటుంది. ఇది ఖాతా హ్యాకింగ్ లేదా దుర్వినియోగం అవకుండా రక్షిస్తుంది. కాగా, డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పన్ను దాఖలు, రీఫండ్ ప్రక్రియను మరింత సురక్షితంగా చేసేందుకు ఈ కొత్త విధానాన్ని తీసుకువచ్చారు.

కొత్త పాన్ కార్డ్ దరఖాస్తులకు ఆధార్ తప్పనిసరి..

జూలై 1, 2025 నుంచి కొత్త పాన్ కార్డ్ దరఖాస్తులకు ఆధార్ తప్పనిసరి చేశారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఠఖ ప్రమాణీకరణ పూర్తి చేయాలి. ఆధార్ లేకపోతే కొత్త పాన్ కార్డ్ జారీ చేయబడదు. గతంలో డేట్ ఆఫ్ బర్త్ లేదా ఇతర గుర్తింపు కార్డులతో పాన్ కార్డ్ కోసం అప్లై చేసుకునే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ఆ ఆప్షన్ తొలగించబడింది. ఇప్పటికే పాన్ కార్డ్ కలిగి ఉండి, దానిని ఆధార్‌తో లింక్ చేయని వారు డిసెంబర్ 31, 2025 లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. లేకపోతే, వారి పాన్ కార్డ్ నిరుపయోగంగా మారుతుంది. ఆలస్యంగా లింక్ చేస్తే రూ. 1,000 జరిమానా విధిస్తారు.

పన్ను చెల్లింపుదారులు ఏం చేయాలి

ఇమెయిల్/మొబైల్ నంబర్ అప్‌డేట్: ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో సంప్రదింపు వివరాలను మార్చాలనుకునే వారు ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఠఖని ఉపయోగించి ప్రమాణీకరణ పూర్తి చేసుకోవాలి.

కొత్త పాన్ దరఖాస్తు: కొత్తగా పాన్ కార్డ్ కోసం అప్లై చేసేవారు ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా అందించాలి. ఠఖ ప్రమాణీకరణ పూర్తి చేయాలి

పాన్-ఆధార్ లింకింగ్: ఇప్పటికే పాన్ కార్డ్ ఉన్నవారు 2025 డిసెంబర్ 31లోపు ఆధార్‌తో లింక్ చేసుకోవాలి. లేకపోతే జరిమానాతో పాటు పాన్ నిరుపయోగంగా మారుతుంది.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 నుంచి 34 శాతం జీతాలు పెంపు

న్యూఢిల్లీ, జులై 10 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఇచ్చే నివేదిక ఆధారంగా ఉద్యోగుల జీతాలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఒక చర్చ సాగుతోంది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 నుంచి 34 శాతం జీతాలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని వేతన సంఘం ఈ మేరకు సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ పెంచిన జీతాలు 2026 జనవరి నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది.ఈ 8వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం వేతనాలు పెంచినట్లయితే.. దాదాపు 11 మిలియన్ల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఇదిలాఉంటే.. ప్రతి పదేళ్లకు ఒకసారి వేతన సంఘాన్ని కేంద్రం నియమిస్తున్న సంగతి తెలిసిందే. 2016లో మోదీ సర్కార్ 7వ వేతన సంఘాన్ని నియమించింది. అప్పుడు అత్యల్పంగా 14 శాతం మేర జీతాలను పెంచారు. మళ్లీ ఈ ఏడాది 8వ వేతన సంఘాన్ని కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ సంఘం సిఫారసు మేరకు ఉద్యోగుల వేతనాలను పెంచనున్నారు.

# జలమండలి అధికారుల నిర్లక్ష్యం



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 10 జూలై 2025ఉస్మాన్ సాగర్ నుండి రోజుకు 26 మిలియన్ గ్యాలన్ల నీటిని ఓపెన్ కండ్యూట్ గ్రావిటీ ద్వారా కోకాపేట, నార్సింగ్గి, పుప్పాలగూడ, మణికొండ, షేక్‌పేట మరియు హకీంపేట మీదుగా ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్ వరకు సరఫరా జరుగుతున్నది. ఇట్టి కండ్యూట్ లీకజీలతో కూడుకున్న విషయం పలుమార్లు తెలియ పరిచి నప్పటికీ కూత వేటు దూరంలో ఉన్న స్థానిక జలమండలి అధికారులు, ఆ పై ఉన్నత అధికారులు స్పందించ కుండా నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం వారి ప్రత్యేకతగా ప్రజలు భావిస్తున్నారు, చట్టరీత్యా ప్రజల అన్ని అవసరాలకు నీటిని సరఫరా చేయడం విధిగా ఉన్నను కేవలం త్రాగు నీటిని సరఫరా చేస్తామనడం ఎంత వరకు సబబో అధికారులు తెలియ పరచాలని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేస్తూ, ప్రజలకు త్రాగునీటి సరఫరాకు సరిపడ నీరు లేదని చెబుతూ, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తు వ్యాపార ధోరణితో అధికారులు వ్యవహరిస్తూన్నారని, ఇట్టి వ్యవహారం గురించి సవివరముగా తెలియ పరచ వలసిన అవసరం అధికారులకు ఉన్నదని స్థానికులు వాపోయారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల అవసరార్థం చర్యలు గైకొనలని స్థానిక నాయకులు అందె లక్ష్మణ్ రావు, రాజేంద్ర ప్రసాద్, రూపా రెడ్డి, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, సుమ నళిని, ముత్తంగి లక్ష్మయ్య, నర్సింగరావు, మంజుల, అనూష, రాజు, బాలాజీ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

# హరితహారాన్ని భక్షిస్తాం



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 10 జూలై 2025.హరితహారాన్ని పరిరక్షిస్తాం అని ప్రగల్భాలు పలుకుతూ పబ్బం గడుపుతున్న అధికారులు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనీ పుప్పల్‌గూడ, శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి నగర్ కాలనీలో, కే.పీ.ఆర్ కాలనీలలో అందానికి అందంగా ఏపుగా పెరిగిన చెట్లు కొట్టేస్తున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం, అట్టి కొట్టిన చెట్లను అక్కడే పడివేయడం చూసి స్థానిక ప్రజలు వింత చూడడం మినహా ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారని తెలియ జేసినారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాన్ని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం



ప్రజాబలం మంచిర్యాల జిల్లా జూలై 10 : మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాన్ని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను అన్దించి మహిళా సాధికారత సాధించి మహిళలంతా ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోటి మంది మహిళలని కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించి ఆర్థికంగా ప్రోత్సహిస్తుందని కళాకారుల ఆటపాట ద్వారా వివరించడం జరిగింది కార్యక్రమంలో కళాజాత టీం లీడర్ ముల్కల మురళి మామిళ్ల లచ్చన్న వెల్తురు పోశం కొప్పర్తి సురేందర్ బీర్పూర్ శ్రీనివాస్ గొడిసెల కృష్ణ కాసిపేట సంతోష్ చేగుంట నిరోషా కాసిపేట సంతోష్ చేగొండ నిరోషా యాదవ్ మరియు ఐకెపి సీఏలు మహిళా సంఘాల మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



కూకట్పల్లి (ప్రజబలం) జులై 10 :కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ కి చెందిన కవిత ఉమ్మగొని ,కరుణాకర్ 56,000 చెక్కు ఫతేనగర్ నగర్ కి చెందిన ఆర్ .ప్రకాష్ కి 60,000,చెక్కులు మంజూరైనవి.కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తూ చేసుకోగ 1,16,000, మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్,కిట్టు,మేకల రమేష్, రంగారావు,మురళీధర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రుక్మిణి పాండురంగ ఆలయా అభివృద్ధికి కృషి మంత్రి దామోదర్ రాజనర్సింహ



అందోల్ నియోజకవర్గం (జులై 10 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం చౌటకూర్ మండల పరిధిలో గల, వెంకట కిష్టాపూర్ గ్రామంలో వెలసిన, రుక్మిణి పాండురంగ స్వామి ఆలయాన్ని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను, పురస్కరించుకొని మంత్రి త్రిష, అల్లుడు మణికంఠతో కలిసి, ఆలయాన్ని దర్శించుకున్నారు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని, రుక్మిణి, పాండురంగ స్వామి, కళ్యాణోత్సవం వైభవంగా కొనసాగింది, ఆలయానికి ఎదురుగా ఉన్న పురాతన కోనేరుకు, మరమతులు చేయాలని, భక్తులు కోరగా మంత్రి పురాతన కోనేరును పరిశీలించారు, ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ అధికారులతో చర్చించి, చర్యలు తీసుకుంటామన్నారు, ఈ ఉత్సవాలను పురస్కరించుకొని, పలువురు నిరుపేదలకు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, చౌటకూరు, పుల్కల్,మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తిదశరథ్, మల్లన్న గారి దుర్గారెడ్డి, నాయకులు ఈశ్వర్ గౌడ్, గుండ్డనోళ్ల శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ సరాపల్లి రామచంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బోడపట్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు...



# రాజ్యాంగ పరిరక్షణకు కంకణబద్ధులం కావాలి: మహంకాళి భిక్షు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొపెసర్ కాసిం సార్ నీ కలిసి గురువారం పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 10:జూలై 27న జరగబోయే కార్యక్రమంలో ప్రజలకు భారత రాజ్యాంగం పై అవగాహనా కలిపించడానికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొపెసర్ కాసిం సార్ నీ కలిసి గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. భారతదేశం లౌకిక వాదాన్ని కలిగి ఉంది భారతదేశంలో ఎవరి మతాన్ని వారు స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే హక్కును కలిపించింది భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా మూగజీవులకు సైతం రక్షణ కల్పించిండు రాజ్యాంగంలో సమానత్వం ఉంది కానీ సమాజంలో లేదన్నాడు

కాబట్టి రాజ్యాంగ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ చేయి చెయ్యి కలిపి ప్రజలను చైతన్యం చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉందని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు అన్నారు వీరి వెంట గాదే రమేష్ తదితరులు పాలుగోన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు యోగా గురువు ముల్కల్ల శంకర్, నృత్య గురువు ఉప్పులేటి నరేష్ లకు సత్కారం



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 10 గురు పౌర్ణమి సందర్భంగా మందమర్రి పట్టణంలోనీ బిజెపి కార్యాలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా యోగా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న యోగా గురువు ముల్కల్ల శంకర్, కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జానపద నృత్య కళాకారుడు ఉప్పులేటి నరేష్ లను అతిథుల చేత శాలువాతో సత్కరించి, పూల మాల వేసి ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా యోగా సాంస్కృతిక రంగాల్లో తమ సేవలందిస్తున్న గురువులను సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పానుగంటి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి కృష్ణ, సీనియర్ నాయకులు దీవి దీక్షితులు, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పోతునూరి రాజేందర్, ఉపాధ్యక్షుడు శనివారపు శ్రీనివాస్, దుర్గం సత్యంబాబు, సీనియర్ నాయకులు కొంతం రాజు, గాదె రాములు, మారం రంజిత్, ఓం ప్రకాష్, వెంకటరమణ చారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# నేరరహిత సమాజ స్థాపనే పోలీసుల లక్ష్యం

## -మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం
## -బెల్లంపల్లి ఏసిపి ఎన్. రవికుమార్



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 10:నేరరహిత సమాజ స్థాపన లక్ష్యంగా పోలీసులు పని చేస్తారని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. గురువారం మందమర్రి పట్టణంలో ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్, చెంచు కాలనీలలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్లు, రౌడీషీటర్లు, మరియు సంఘ విద్రోహక శక్తుల ఇళ్లపై ఆకస్మిక దాడులు, తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ గతంలో నేరాలు చేసి, పదేపదే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని యువతను తప్పుదోవ పట్టించే గంజాయి అమ్మకం, రవాణా, వినియోగం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించినా, అమ్మినా



కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనంతరం ఏసిపి కాలినడకన కాలనీ మొత్తం తిరుగుతూ, ప్రతి షీటర్ ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి వారి జీవనశైలిని, ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. "గతాన్ని వదిలిపెట్టి, మంచిగా బతకండి. సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపండి. మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేయకండి. మా హెచ్చరికలను పెడచెవిన పెట్టి, మళ్లీ నేర ప్రవృత్తిని పునరావృతం చేస్తే, పీడీ యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనుకాడబోము," అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

ఈ ఆపరేషన్ అనంతరం, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో 'నాకాబందీ' నిర్వహించారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. అదేవిధంగా, కార్లకు పరిమితికి మించి అమర్చిన బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించి, యజమానులకు జరిమానాలు విధించారు. ఇలాంటి వాహనాలను నేరస్తులు తమ కార్యకలాపాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ఈ తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు.

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని, ఇలాంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ఏసిపి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్, కాసిపేట ఎస్సై ప్రవీణ్, దేవపూర్ ఎస్సై ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్సై నూనె శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది మరియు ప్రత్యేక బలగాలు పాల్గొన్నాయి.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు సాయి బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపిన చల్మెడ.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ లో గల సాయిబాబా ఆలయంలో గురువారం రోజున గురు పౌర్ణమి వేడుకలకు బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే తిప్పాపూర్ లోని సాయిబాబా ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి వేడుకలు సాయిబాబా ఆలయంలో ఘనంగా జరుగుతాయి అని భక్తులందరూ సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటున్నారన్నారు. వారికి ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పొలాస నరేందర్, వేములవాడ పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు వాసాల శ్రీనివాస్, కృపాల్, సుంకపాక రాజు, దేవరాజు, పర్వేజ్, సందీప్, రాకేష్, కిరణ్, వినీత్, సాయి పటేల్, ఆలయ నిర్వాహకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), టీబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని 14 వ వార్డుకు చెందిన న్యూ కార్బన్ కాలనీలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు ఉచితంగా టీబి, తేలికపాటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. 60 సంవత్సరాలు పైబడిన వారు, ధూమపానం చేసేవారు, మధుమేహంతో బాధపడేవారు, రెండు వారాలకు మించి దగ్గుతో బాధపడుతున్న వారు, రాత్రిపూట జ్వరంతో బాధపడేవారు మరియు అనుకోకుండా బరువు తగ్గిన వారిపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఈ క్రమంలో రిమాడ్ ( సి.బి.ఎన్.ఏ ఏ టి ) మరియు ఎక్స్రే పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వేశ్వర్, ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు, సీనియర్ టీబి సూపర్వైజర్ గంగాధర్, ఏఎన్ఎంలు లలిత, శైలజ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. వారం అంత ప్రజలకు టిబి గురించి అవగాహన కల్పించి, తీసుకోవలసిన జాగ్రత్తలు, మార్గదర్శకాలను వివరించారు. అభియాన్కి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.

# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గురుపౌర్ణమి కార్యక్రమం



ఖమ్మం ప్రతినిధి జులై 10 (ప్రజాబలం)ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండల పరిధిలోగల దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో గురుపౌర్ణిమను పురస్కరించుకొని విద్యార్థులు ఘనంగా ఉత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ని విద్యార్థులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు గురువుల ప్రాముఖ్యతను వివరించారు. గురువు ఒక దిశా నిర్దేశకుడు మాత్రమే కాకుండా, విద్యార్థి జీవితాన్ని మారుస్తున్న మార్గదర్శకుడని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ గురువు అంటే కేవలం విద్య బోధించేవాడు కాదు జీవితం లో విలువలు క్రమశిక్షణ నైతికతలను బోధించే ప్రేరణాత్మక శక్తి కూడా విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడంలో గురువు పాత్ర అత్యంత కీలకం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు

# గురు పౌర్ణమి సందర్భంగా పేదలకు చీరలు, ధోవతుల పంపిణీ. అన్నదాన కార్యక్రమం.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.




వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో 1539 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున దాతలు అందించిన సహకారంతో పేద మహిళలకు, పురుషులకు, చీరలు, దోవతుల పంపిణీ కార్యక్రమం అనంతరం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు, అన్నదానంతో పాటు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా పోల్సాని సుమిత్ర దేవి జ్ఞాపకార్థం ఆమె కూతురు, అల్లుడు మేడవరం విజయలక్ష్మి- జగదీష్ ప్రతాప్ వర్మ దంపతులు, మనుమలు, మనుమరాళ్లు, మాదాడి గజానందా రావు- స్వప్న దంపతులు, కేశన్న గారి సునీల్ శర్మ - శ్రీదేవి దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు కూతురు పుట్టిన రోజు సందర్భంగా నూకలక్ష్మి - రాజు దంపతులు, జగిత్యాల, మాదాపూర్ వాస్తవ్యులు ఎట్టెం సాయిలత- నరసయ్య దంపతులు, మరియు శాశ్వతదాతలు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వోడ్యాల వేణు, కైలాస్ వ్యాస్, తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా వేములవాడలో గురువులకు ఘన సన్మానం.




వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), గురు పౌర్ణమి సందర్భంగా వేములవాడ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం రోజు పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోపు బాలరాజు పాల్గొని గురువులకు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువు స్థానం అత్యున్నతమైందని, వారి మార్గదర్శకత్వంతోనే సమాజం ఎదుగుతుందని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురు పౌర్ణమికి ఉన్న ప్రాముఖ్యతను యువత స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ పాల్గొని గురువులు అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హయగ్రీవ స్కూలు లో ఎమ్మెల్యే రోషన్ కుమార్ సందర్శన

ఏలూరు చింతలపూడి మండలం చింతలపూడి హయాగ్రీవ స్కూల్ లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ పాల్గోన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు బుక్స్ లో వునది ఉనటుగా కాకుండా.బట్టిపట్టి చదివించాడం కాకుండా లాజికల్ థింకింగ్ తో విద్యార్థులను తీర్చి దిదాలని కోరారు. రోడ్లు విషయంలో సరిగా లేవని గుంతలమయం అయ్యాయని వాటిని తొందరగా మరమతులు చేపిస్తాను అని అన్నారు. విద్యార్థల పక్కన కూర్చున్న ఎమ్మెల్యే జీ సొంగ రోషన్ కుమార్ కాసేపు విదార్థులతో మాటలాడారు. 2024 లో పదోవ తరగతి ర్యాంకు సాధించినా విద్యార్థులకు బహుమతులు అందచేశారు

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్, తిప్పాపూర్ లో గల శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.

శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకం నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు.

## మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది.

### చేపల పెంపకంలో మత్స్యకారులు అధునాతన సాంకేతికను అందిపుచ్చుకోవాలి.

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందంపేటలోని రైతు వేదికలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరైనాడు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన సొసైటీ సభ్యులకు ప్రశంస పత్రాలు అందజేసి సన్మానించారు. అనంతరం చేపల స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మత్స్య సంపద పెంపొందించడానికి తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. మొన్నటి రోజు మంత్రి శ్రీహరి కరీంనగర్ వచ్చినప్పుడు ఆయనతో చేపల పెంపకం, మత్స్యకారుల గురించి మాట్లాడడం జరిగిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని చెరువుల్లోకి సకాలంలో చేప పిల్లలు పంపిణీ చేస్తుందని చెప్పారు. బలహీన వర్గాల ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందరికి ఇస్తుందని అన్నారు.

గతంలో మిడ్ మానేరులో చేపలను వదలడం జరిగిందని, మన ప్రాంతంలో మల్కపేట రిజర్వాయర్ కూడా అందుబాటులోకి వచ్చిందని అందులో కూడా చేపల పెంపకం ఏర్పాట్ల విధానం పరిశీలించాలన్నారు.

గతంలో తెగిపోయిన చెరువుల మరమ్మతులు పూర్తి చేసామని అన్నారు. ఇంకా ఎక్కడ చెరువులు మరమసులు ఉంటే చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలల్లోనే కథలాపూర్ మండలంలోని తెగిపోయిన చెరువులను మరమ్మతులు చేసినట్లు తెలిపారు.

మల్కాపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసి ఎల్లారెడ్డిపేట వరకు రైతులకు సాగునీరు అందించనున్నామని తెలిపారు.

గతంలో మిడ్ మానేరు డ్యామ్ లో కేజీ కల్చర్ విధానంలో చేపల పెంపకం కోసం ముంపు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించమని కేజీ కల్చర్ చేపల పెంపకం చేపట్టడం కోసం ముందుకు రావాలన్నారు. చేపల పెంపకంలో అధునాతన సాంకేతికంగా అందిపుచ్చుకోవాలన్నారు. కేజీ కల్చర్ విధానంలో చేపల పెంపకానికి ముందుకు వస్తే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు అందజేస్తుందని తెలిపారు.

దేశంలో మత్స్య సంపద పెరగాలని చేపలు ఆరోగ్యానికి మంచిదని, ప్రభుత్వం మత్స్యకారులకు అనేక రకాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తుందని తెలిపారు.

గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలన్నీ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 10 సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, డి ఎ వో అఫ్జల్ వేగం, మల్లికార్జున్, పి. కిషోర్, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సునీల్ కుమార్, అడ్వైజర్ విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా మారిన రోడ్డు మధ్యలో గుంత.

### యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

### జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ డిమాండ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం నుండి అయ్యోరుపల్లి, రామన్నపేట మధ్యలో ఈ మధ్యకాలంలోనే లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టిన సందర్భంలో అదే సమయంలో అక్కడున్న వ్యవసాయానికి సంబంధించిన రైతు ఆ రోడ్డు మధ్యలో నుంచి పైప్ లైన్ గురించి కందకం తవ్వడం వల్ల ఇప్పుడు ఈ రోడ్డు వెంబడి వెళ్లే ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరంగా మారి, సాయంత్రం వేళలో ఆ గుంత దగ్గరికి వచ్చేదాకా కూడా అట్టి గుంత ఏర్పడక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎవరైతే రోడ్డు మధ్యలో కందకం తవ్వి పైపు వేసిన రైతు మీద చర్యలు తీసుకోని యుద్ధ ప్రాతిపదికన ఆ రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడవలసిన బాధ్యత రోడ్లు భవనాల శాఖ అధికార యంత్రాంగం మీద ఉంది కాబట్టి ఆ దిశగా మరమ్మతులు చేపట్టాలని వాహనదారుల పక్షాన జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరిగింది.

### మోత్కూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు

యాదాద్రి మోత్కూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని ఎడ్లబండ్లతో రైతులు ముట్టడించారు. ఇసుక రవాణాకు ఎడ్లబండ్లకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. ఎడ్లబండ్లను తీసుకువచ్చి తాసిల్దార్ కార్యాలయం ముందు పెట్టి నిరసనకు దిగారు. కోర్టు స్టే ఉన్నప్పటికీ, ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** గురువారం రోజున గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్, తిప్పాపూర్ లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్వామివారిని రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ దర్శించుకున్నారు.

శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతాపరామకృష్ణ ఆ భగవంతున్ని కోరుకున్నట్టు ఆయన వెల్లడించారు.

## గురు పౌర్ణమి సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం వివిధ ఆలయాలను దర్శించి పూజలు నిర్వహించారు.












**వెస్ట్ మారేడ్ పల్లి లో....**

సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) జూలై 10 వెస్ట్ మారేడ్ పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ఆలయంలోని శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, ఈవో అరుణ కుమారి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆకుల హరికృష్ణ, మహేష్ యాదవ్, సభ్యులు నర్సింగ్ రావు, రాంమోహన్, పద్మజ తదితరులు ఉన్నారు.

**మోండా డివిజన్ లో...**

మోండా డివిజన్ లోని పాలికా బజార్ లో గల సాయిబాబా దేవాలయాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించారు. స్వామికి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్రావ్, శంకర్ రావు, గడ్డం రాజేష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరికృష్ణ, నాగులు, రాములు, మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

**బన్సీలాల్ పేట డివిజన్ లో..**

బన్సీలాల్ పేట డివిజన్ లోని పద్మారావు నగర్ లో గల శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, గురువు సాయి కుమార్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించి ఆశీర్వదించారు. అదేవిధంగా న్యూ బోయగూడ లోని సాయిబాబా ఆలయంలో కూడా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, పాండు, సాయి నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, అంబులెన్స్ సురేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**అమీర్ పేట డివిజన్ లో...**

గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం అమీర్ పేట డివిజన్ లోని శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, ఆలయ ఈ ఓ నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ, బలరాం, హరిసింగ్, జితేందర్ శుక్లా, సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com